ప్రజాశక్తి

మంగళవారం 15 జులై 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

నరసరావుపేట సమ్మె శిబిరం వద్ద వంటావార్పులో కార్మికులు, నాయకులు, గుంటూరులో శిబిరం వద్ద సమ్మెకు మద్దతుగా మాట్లాడుతున్న సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై.నేతాజి

సమ్మెకు సంఘీభావం

- నరసరావుపేటలో సమ్మె శిబిరం వద్దకు వైసిపి, ఎఐటియుసి, రైతు సంఘాలు
- గుంటూరులో మద్దతుగా మాట్లాడిన సిపిఎం దళిత, ప్రజా సంఘాలు నాయకులు
- వంటావార్పు, ఇతర రూపాల్లో కొనసాగిన కార్మికుల నిరసనలు

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా

సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు చేపట్టిన సమ్మె రెండోరోజైన సోమవారమూ కొనసాగింది. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో వంటావార్పు చేయగా సమ్మె శిబిరాన్ని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సందర్శించి మద్దతుగా మాట్లాడారు. కూటమి ప్రభుత్వానికి కార్పొరేట్ల ప్రయోజనం కోసం పని చేయడం మినహా కార్మికులు సమస్యలు పట్టడం లేదన్నారు. జీవో 36 ప్రకారం వేతనాలు చెల్లించాలని, గత సమ్మె కాలంలో ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందాలు అమలు చేయాలని, మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు రూ.7 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై జరిగే సమ్మెకు వైసిపి పూర్తి మద్దతు ఉంటుందని, ప్రభుత్వం దిగి వచ్చే వరకూ పోరాడాలని చెప్పారు. ఫెడరేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు షేక్. సిలార్ మసూద్ మాట్లాడుతూ సమస్యలపై ప్రభుత్వ పెద్దలకు పలుమార్లు విన్నవించగా జీతాల పెంపు విషయం ఆర్థిక శాఖతో చర్చిస్తామని చెప్పడం మినహా నిర్దిష్టమైన హామీలు ఇవ్వకపోవడం, క్యాటగిరీల నిర్ణయంలో జరిగిన పొరపాట్లను సరిదిద్దకపోవడం, సంక్షేమ పథకాలు అమలు, గత సమ్మెకాలపు ఒప్పందాలపై జీవోల జారీ తదితర అంశాలు

▶ 2లో

పెరిగిన వేడిగాలులు

వర్షాకాలంలో వేసవిని తలపిస్తున్న ఎండలు - తెల్లవారుజాము వరకూ తగ్గని ఉష్ణోగ్రత

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

వర్షాకాలంలో చల్లటి వాతావరణం ఉండాల్సిన సమయంలో తీవ్రమైన ఎండలు, వేడిగాలులతో ప్రజలు అల్లాడిపోతున్నారు. మేలో రోహిణీ కార్తె ప్రారంభంలోనే వర్షాలు కురిసి ఈ ఏడాది ముందుగానే నైరుతి పలకరించిందన్న వార్తలను వెనక్కి నెట్టి గత రెండు నెలలుగా జిల్లాలో ఎక్కడా భారీ వర్షాలు లేక ఒక్కసారిగా వాతావరణంలో వస్తున్న మార్పులతో ప్రజలంతా ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. గత వారం రోజులుగా ఎండల తీవ్రత పెరిగింది. గుంటూరు, పల్నాడు జిల్లాల్లో మళ్లీ 39 నుంచి 40 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతోంది. అంతేగాక వేడిగాలులు తీవ్రమయ్యాయి. వేసవి కాలంలో కూడా ఉదయం 11 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు వేడిగాలులు ఉండేవి. ప్రస్తుతం గత కొన్ని రోజులుగా ఉదయం 10 గంటల నుంచి తెల్లవారుజామున 4 గంటల వరకు వేడిగాలులు కొనసాగుతున్నాయి. వేసవిని తలపిస్తున్న వేడి వాతావరణంతో విద్యుత్ వినియోగం పెరగడం, శీతల పానియాలు, ఐస్ క్రీమ్ పార్లర్ల వద్ద కొనుగోళ్లు పెరిగాయి.

అడపాదడపా కురుస్తున్న వర్షాలు వాతావరణంలో మార్పును తేలేకపోతున్నాయి. ఆషాడమాసం మొదటి పక్షంలోనే భారీ వర్షాలు కురిసి చల్లదనం ఏర్పడే పరిస్థితుల నుంచి

గాలి తీవ్రతకు ఊగుతున్న చెట్లు

వేడిగాలుల తీవ్రత ఎందుకు పెరిగిందనే అంశంపై వ్యవసాయ శాస్త్రవేత్తలు స్పష్టంగా చెప్పలేకపోతున్నారు. రాష్ట్రంలో ఉత్తరాంధ్ర వైపు ఉపరితల అవర్తనం కొనసాగుతున్నా వేడిగాలులు తీవ్రంగా ఉన్నాయని వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ప్రధానంగా సాయంత్రం 6 గంటల నుంచి తెల్లవారుజాము వరకు విచిత్రమైన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఉక్కపోతతో పాటు శ్వాశ్వకోస సమస్యలు ఉన్న వారికి ఊపిరాడనంత పరిస్థితులు ఏర్పడి జిల్లాలో చాలా మంది ఆస్పత్రులు పాలవుతున్నారు. వేసవి తీవ్రత ప్రభావం వల్ల ఎసిలు, కూలర్లులేని నిరుపేద వర్గాలు మరింతగా అల్లాడిపోతున్నారు. జులైలో భారీ వర్షాలు కురిసి విద్యుత్ వినియోగం తగ్గాల్సి ఉండగా ఈ ఏడాది జులై రెండో వారంలో కూడా అత్యధిక విద్యుత్ వినియోగం జరిగింది. ఉమ్మడి జిల్లాలో సగటున 17 వేల నుంచి 19 వేల

▶ 2లో

అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

పొగాకు కొనుగోలులో వేగం పెరగాలి

- 20 క్వింటాళ్ల నిల్వలను తక్షణం కొనండి
- కొనుగోలు కేంద్రాలను పెంచండి - చిన్న రైతులను ఆదుకోవాలని
- సమీక్షలో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మార్క్‌ఫెడ్ ద్వారా చేపట్టిన పొగాకు కొనుగోళ్ల వేగాన్ని పెంచాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. సోమవారం లాంలోని ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో వ్యవసాయ, మార్క్‌ఫెడ్ ఉన్నతాధికారులతో ఆయన సమీక్షించారు. రాష్ట్రంలో 2024-25లో నల్లబర్లీ పొగాకు 80 మిలియన్ కిలోల ఉత్పత్తి అయిందని, 22 పొగాకు కంపెనీలు 36 మిలియన్ కిలోల పంటను కొనుగోలు చేశాయని తెలిపారు. ఈ నెల 21 నుండి సన్న, చిన్నరైతులను దృష్టిలో పెట్టుకొని కొనుగోలు యాప్‌లో నమోదు కాబడని పొగాకు రైతులందరికీ లబ్ధి చేకూరేలా మార్క్‌ఫెడ్ అధికారులు, సిబ్బంది కొనుగోళ్ల ప్రక్రియను కొనసాగించాలని చెప్పారు. ఏఒక్క రైతు వద్ద కూడా కిలో పొగాకు కూడా మిగలడానికి వీల్లేదని, ఈనెలలో కనిష్టంగా కిలో నుంచి గరిష్టంగా 20 క్వింటాళ్ల పొగాకు వరకు ఉన్న రైతుల వద్ద కొనుగోలు చేయాలని ఆదేశించారు. చిన్న రైతులకు

▶ 2లో

మిర్చికి జాతీయ అవార్డు అందుకున్న కలెక్టర్ నాగలక్ష్మి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : వ్యవసాయ ఉత్పత్తుల్లో గుంటూరు మిర్చికి జాతీయ స్థాయిలో మొదటి స్థానం దక్కగా అవార్డును ఢిల్లీలో కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పియూష్ గోయల్ ద్వారా జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి సోమవారం అందుకున్నారు. ఒక జిల్లా ఒక ఉత్పత్తి పథకం కింద గుంటూరు మిర్చికి జాతీయ స్థాయిలో మొదటి బహుమతి దక్కిన విషయం తెలిసిందే. వ్యవసాయ ఉత్పత్తుల్లో స్వర్ణ కేటగిరి అవార్డు దక్కింది. ఈ సందర్భంగా నాగలక్ష్మీ మాట్లాడుతూ గుంటూరు మిరపకు జాతీయ స్థాయిలో మొదటి బహుమతి పొందడం చాలా గర్వకారణమైన విషయమన్నారు. జిల్లా తరుపున ఈ అవార్డు అందుకోవడం ఎంతో గౌరవంగా భావిస్తున్నానని చెప్పారు. కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా , కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద్, రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత పరిశ్రమల శాఖ మంత్రి ఎస్.సవిత పాల్గొన్నారు.

రూ.75.13 లక్షల విత్తనాలు, ఎరువుల సీజ్

ప్రజాశక్తి-గుంటూరు

వ్యవసాయ శాఖ, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ సంయుక్తంగా విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల తయారీ దారులు, టోకు వర్తకులు, రిటైల్ డీలర్ల దుకాణాల్లో సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించా రు. 3 విత్తన దుకాణాల్లో రూ.60.17 లక్షల విలువైన మిరప, సోయా బిన్స్ విత్తనాలను సరైన రికార్డులు చూపించని కారణంగా విక్రయాలు నిలుపుదల చేశారు. 4 ఎరువుల దుకాణాలలో రూ.1.66 లక్షల విలువైన 5.35 టన్నుల ఎరువులను, 3 పురుగు మందుల దుకాణాలలో రూ.14.13 లక్షల విలువైన 3460 లీటర్ల పురుగు మందుల విక్రయాలు నిలుపుదల చేశారు. తనిఖీల్లో పశ్చిమ గోదావరి జిల్లా ఎడిఎ పి.మురళీకృష్ణ, గన్నవరం ఎడిఎ ఎం.సునీల్, విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్లు కె.వెంకటేశ్వర్లు, సిహెచ్.రవిబాబు, జిల్లా వ్యవసాయాధికారి కార్యాలయ వ్యవసాయాధికారి సునీల్‌కుమార్, గుంటూరు రూరల్ మండల వ్యవసాయాధికారి బి.కిషోర్‌కుమార్ పాల్గొన్నారు.

తనిఖీలు చేస్తున్న అధికారులు

ఎస్సీల పథకాలను కచ్చితంగా అమలు చేయాలి

- బాధితులకు అందాల్సిన పరిహారం, పునరావాసాన్ని సత్వరం ఇవ్వండి
- అన్ని ప్రభుత్వ శాఖల్లో బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలి
- అధికారులతో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు రామచందర్ సమీక్ష

-2లో

పొగాకు కొనుగోలులో వేగం పెరగాలి

(మొదటి పేజీ తరువాయి)

తోడ్పాటును ఇవ్వటంతో పాటు పెద్ద రైతుల వద్ద కూడా త్వరిగతగిన పొగాకు కొనుగోళ్లు పూర్తిచేయాలన్నారు. గిడ్డంగులు సరిపోకపోతే ప్రైవేట్ గిడ్డంగులు అద్దెకు తీసుకోవాలని, కొనుగోలు కేంద్రాల వద్ద నుండి గిడ్డంగుల ద్వారా పొగాకును తరలించేందుకు రవాణా ఖర్చులను మార్క్‌ఫెడ్ భరిస్తుందని ప్రకటించారు. కొనుగోలు యాప్‌లో నమోదైన రైతుల వద్దనే కాకుండా నమోదు కానీ రైతుల వద్ద కూడా పొగాకును కొనాలని అధికారులకు చెప్పారు. సత్వరం రైతులకు సమాచారం చేరవేసే పనిలో అధికారులు ఉండాలని, ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోళ్లు జరగాలని, వచ్చే సోమవారం నుండి నూతన ప్రణాళిక ప్రకారం కొనుగోళ్లు యతావిధిగా జరగాలని అన్నారు. రానున్న సీజన్‌లో రైతులు పొగాకుకు ప్రత్యామ్నాయంగా వేరే పంటలను వేయాలని, అందుకు వ్యవసాయ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

రైతులకు అందుబాటులోకి ఎరువులు

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1276 రైతు సేవా కేంద్రాల్లో, పిఎసిఎస్‌లలో రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంటాయని మంత్రి తెలిపారు. ఎరువులు వాడకం ఎక్కువ ఉన్న ప్రాంతాలను గుర్తించి మరిన్ని ఎరువులను అందచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సమీక్షలో పొగాకు సాగుచేసే ప్రాంతాలైన ప్రకాశం, బాపట్ల, పల్నాడు జిల్లాల కలెక్టర్‌లు తమీమ్ అన్సారియా, సుల్తానా, మురళీ, అరుణ్‌బాబు, గుంటూరు జెసి భార్గవ తేజ, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, పర్చూరు ఎమ్మెల్యే ఎలూరి సాంబశివరావు, వ్యవసాయ శాఖ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ బీ. రాజశేఖర్, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ ఢిల్లీరావు, మార్కెటింగ్ డైరెక్టర్ సునీత పాల్గొన్నారు.

పెరిగిన వేడిగాలులు

(మొదటి పేజీ తరువాయి)

మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం జరుగుతోంది. అడపాదడపా కురుస్తున్న స్వల్ప వర్షాలలో ఈ ఏడాది ఖరీఫ్ కూడా ముందుకు సాగని పరిస్థితి నెలకొంది. జూన్‌లో మొత్తం 97.1 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా కేవలం 65.1 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. జులైలో 164.5 మిల్లీ మీటర్లు వర్షం కురవాల్సి ఉండగా సోమవారం వరకు 10 మిల్లీ మీటర్ల వర్షపాతమే నమోదైంది. పల్నాడు జిల్లాలో జూన్‌లో 71.35 మిల్లీ మీటర్లకు గాను 48.3 మిల్లీ మీటర్లు మాత్రమే నమోదు కాగా జులైలో గత 14 రోజుల్లో 130 మిల్లీమీటర్ల వర్షం పాతం వర్షం కురవాల్సి ఉండగా 17 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. గుంటూరు జిల్లాలో మొదటి పక్షం రోజుల్లో 70 మిల్లి మీటర్ల వర్షం కురవాల్సి ఉండగా 10 మిల్లీ మీటర్ల వర్షమే కురవడంతో ఖరీఫ్ సాగు ముందుకు వెళ్లే పరిస్థితి లేదు. మరోవైపు పట్టిసీమ నుంచి డెల్టాకు నీరు వస్తున్నా వరి సాగుపై రైతులు సంశయంలో ఉన్నారు.

సమ్మెకు సంఘీభావం

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తావించకపోవడంతో సమ్మె బాట పట్టామన్నారు. ఎఐటియుసి ఏరియా కార్యదర్శి ఉప్పలపాటి రంగయ్య, రైతుసంఘం నాయకులు సిహెచ్ సత్యనారాయణ రాజు మాట్లాడుతూ పెరిగిన పట్టణీకరణ, జనాభా ప్రాతిపదికన కార్మికులను, ఉద్యోగులను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో కార్మికులు షేక్ చిన్న, అల్లాబక్షు, సోమశేఖర్, కె.శ్రీను, బాలాజీ సింగ్, బి.శ్రీను, కిరణ్‌కుమార్, మురళి, సామ్రాజ్యం, వెంకట్, వాసు, ఖాదర్, గౌస్, మాలిక్, సురేష్, రంగనాయకులు, కోటేశ్వరావు, షేక్ ఖాన్ పాల్గొన్నారు.

గుంటూరు శివారు తక్కెళ్లపాడు, హెడ్‌వాటర్ వర్క్స్ వద్ద ఏర్పాటు చేసిన సమ్మె శిబిరాన్ని సిపిఎం, వివిధ సంఘాల నాయకులు సందర్శించి మద్దతు తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజి సమ్మెకు మద్దతుగా మాట్లాడుతూ ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలు పరిస్కరించాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు మంత్రి నారాయణ ప్రకటించారని, అయితే సిఎం ఆదేశించినా తర్వాత కూడా ఎందుకు ఆలస్యం చేస్తున్నారని ప్రశ్నించారు. అస్పష్టమైన ప్రకటనలు చేస్తూ కార్మికుల్ని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందన్నారు. గత ఆరు నెలలుగా ప్రభుత్వానికి వివిధ రూపాల్లో సమస్యలు విన్నవించినా స్పందన లేదని, ప్రస్తుత సమ్మెకు ప్రభుత్వానిదే బాధ్యతని అన్నారు. ఇంజినీరింగ్ కార్మికులు ప్రాణాలకు తెగించి, పట్టణ ప్రజలకు తాగునీరు అందిస్తున్నారని, అలాంటి వారికి ఆరేళ్లుగా జీతాలు పెంచకుండా నిర్లక్ష్యం చేయటం సరికాదని అన్నారు. గత సమ్మె సందర్భంగా చేసుకున్న ఒప్పందాలకు జీవోలు ఇవ్వాలని సంవత్సరం నుంచి కోరుతున్నా పట్టించుకోవట్లేదన్నారు. సిపిఎం నగర కార్యదర్శి కె.నళినీకాంత్ మాట్లాడుతూ మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులకు ఇస్తున్న జీతాలు చాలక, కుటుంబాన్ని పస్తుపెట్టలేక సమ్మెకు దిగారని అన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కారం దిశగా ప్రభుత్వానికి సిఫార్సు చేయాల్సిన మున్సిపల్ కమిషనర్, అధికారులు కార్మికులను షోకాజ్ నోటీసులు అంటూ, పనిలో తొలగిస్తామని భయపెట్టడం హేయమైన చర్యన్నారు. ఎన్ని రకాలుగా బెదిరించినా ధైర్యంగా సమ్మె కొనసాగిస్తున్నందుకు అభినందించారు. రేట్ పేయర్స్ అసోసియేషన్ నాయకులు ఒ.నారాయణరెడ్డి మాట్లాడుతూ తమ శ్రమతో ప్రజలకు ప్రాణాధారమైన, పరిశుభ్రమైన నీటిని సరఫరా చేస్తున్న మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, సమ్మె విరమింప చేయాలని కోరారు. బీసీ బహుజన ఫ్రంట్ కన్వీనర్ తాటికొండ నరసింహారావు మాట్లాడుతూ కార్మికుల శ్రమను దోచుకుంటూ వారికి ఇవ్వాల్సిన కనీస వేతనం ఇవ్వకుండా ప్రభుత్వం వ్యవహరించడం అన్యాయమన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయమని సంవత్సరం నుంచి అడుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. మున్సిపల్ కార్మికులు చేస్తున్న పోరాటానికి దళిత, బహుజన ప్రజా సంఘాలు సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియజేశారు. రెండవ రోజు సమ్మెలో జిఎంసి వాటర్ వర్క్స్ కార్మికులు, లీకు వర్కర్స్, టౌన్ ప్లానింగ్ దళం, సెక్యూరిటీ గార్డులు, పార్క్ గార్డెనర్స్ పాల్గొన్నారు. ది గుంటూరు జిల్లా మున్సిపల్ ఎంప్లాయీస్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు, నగర అధ్యక్షులు పూనేపల్లి శ్రీనివాసరావు, సిఐటియు నాయకులు ఆది నికల్సన్, షేక్ ఖాసీం వలి, కార్మికులు పాశం పూర్ణచంద్రరావు, కాటంరాజు, సిద్దాబత్తిన శ్రీనివాసరావు, జి సురేష్ బాబు, బాలకృష్ణ యాసిడ్ ఖాన్, కాశయ్య, సలాం, బాష, మహేష్, సుబ్రహ్మణ్యం, ఆర్ముగం, నాగరాజు, దుర్గారావు, ఏసు పాల్గొన్నారు.

నరసరావుపేట శిబిరంలో మద్దతుగా మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి

విధులకు రాకుంటే తొలగిస్తాం : కమిషనర్

ప్రజాశక్తి - గుంటూరు

నగర పాలక సంస్థల్లో పని చేస్తున్న ఆప్కాస్ కార్మికులు తక్షణమే విధులకు హాజరుకాకుంటే తొలగిస్తామని పేర్కొంటూ కమిషనర్ పి.శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటన జారీ చేశారు. ప్రజలకు అందించే అత్యవసర సేవలను అడ్డుకుంటే ఆప్కాస్ నుండి తొలగిస్తామని, నీటి సరఫరాకు ఆటంకం కలిగించిన, విధులకు గైర్హాజరైన 72 మందికి ఇప్పటికే షోకాజులు జారీ చేశామని పేర్కొన్నారు.

ఎస్సీల పథకాలను కచ్చితంగా అమలు చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

షెడ్యూల్ కులాల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ పథకాలు, ఇతర కార్యక్రమాలను కచ్చితంగా అమలు చేయాలని జాతీయ షెడ్యూల్ కులాల కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ అన్నారు. సోమవారం కలక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాలులో జిల్లా అధికారులతో ఆయన సమీక్షించారు. నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పనిచేయని అధికారులు, ఉద్యోగులను సస్పెండ్ చేయటంతో పాటు అవసరమైతే జైలుకు పంపే అధికారం కమిషన్‌కు ఉందన్నారు. జిల్లాలో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపుదలపై విద్యాశాఖ అధికారులను అభినందించారు. ప్రధాన మంత్రి అవాస్ యోజనా పథకం ద్వారా షెడ్యూల్ కులాల వారు ఇళ్లు నిర్మించుకోవడానికి బ్యాంకర్లు విరివిగా రుణాలు మంజూరు చేయాలని, గృహ నిర్మాణ శాఖ, బ్యాంకర్లు ప్రత్యేకంగా సమావేశమై తీసుకునే చర్యలపై కమిషన్‌కు నివేదించాలని ఆదేశించారు. ఎస్సీ విద్యార్థులకు ప్రైవేటు విద్యా సంస్థల్లో ట్యూషన్ ఫీజులను ప్రభుత్వమే చెల్లిస్తున్నందున, ప్రైవేటు విద్యాసంస్థల నిర్వాహకులు ట్యూషన్ ఫీజుల కోసం విద్యార్థులను ఇబ్బందులు పెట్టకుండా సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు, యూనివర్సిటీల అధికారులు పర్యవేక్షించాలన్నారు. హత్యలకు గురైన ఎస్సీల కుటుంబానికి ఎక్స్ గ్రేషియా, ఉద్యోగం, ఇతర పునరావాస కార్యక్రమాలు సత్వరమే అమలు చేయాలన్నారు. అట్రాసిటీ కేసుల్లో పోలీసు శాఖ సత్వరమే విచారణ పూర్తి చేసి ఛార్జ్‌షీటులు దాఖలు చేయాలని, దాడుల కేసుల్లో కౌంటర్ కేసులను నమోదు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఔత్సహిక ఎస్సీ పారిశ్రామిక వేత్తలకు పీఎంజీఈపీ, స్టాండప్ ఇండియా పథకం ద్వారా బ్యాంకులు రుణాలు అందించాలని, ప్రధాన మంత్రి రూ.5 కోట్లు వరకు పూచికత్తులేని రుణాలు బ్యాంకర్లు అందించేందుకు వీలుగా రూ.1000 కోట్లతో సీజీటీఎంఎస్‌ని ఏర్పాటు చేశారని అన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల్లో రోస్టర్ పాయింట్లను కచ్చితంగా పాటిస్తూ రూల్ ఆఫ్ రిజర్వేషన్ ద్వారా బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీతో పాటు, ప్రమోషన్లు కల్పించాలన్నారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, ఆచార్య ఎన్‌జి.రంగా యూనివర్సిటీ బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీపై కమిషన్‌కు నివేదిక అందించాలన్నారు. భూమి లేని నిరుపేద షెడ్యూల్ కులాలకు ప్రభుత్వం ఇచ్చే భూములను ఇతరులు రిజిస్ట్రేషన్ చేయించుకోకుండా రిజిస్ట్రేషన్ శాఖ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎస్సీలకు ప్రభుత్వ ఎసైన్ చేసిన భూమలను ఇతరులు అనుభవంలో ఉన్న, రిజిస్ట్రేషన్ చేసుకున్న వారి రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయటంతో పాటు, అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదుకు రెవెన్యూ శాఖ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ అవసరాలకు ఎసైన్డ్ భూముల సేకరణ విషయంలోను బాధితులకు పూర్తి స్థాయిలో న్యాయం చేయాలన్నారు. ఇండస్ట్రియల్ పార్కులలోను షెడ్యూల్ కులాలకు నిర్దేశించిన కోటాను అమలు చేయాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.భార్గవ్‌తేజ వివిధ అంశాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఎస్పి సతీష్ కుమార్ మాట్లాడుతూ అట్రాసిటీ కేసుల్లో సాధ్యమైనంత వరకు 60 రోజుల్లోను చార్జిషీటు దాఖల చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కేసుల విచారణ, ఇతర అంశాలపై కమిషన్ అందించిన సూచనలు అమలుకు చర్యలు తీసుకుంటామన్నారు.

దావా సమన్లు
మహారాజశ్రీ గుంటూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఒ.యస్.నెం.854/2022

బిట్వీన్:
కేతరాజు వెంకటేశ్వరరావు .... వాది
మరియు
బొమ్ము హరనాథ బాబు .... ప్రతివాది

టు,
బొమ్ము హరనాథ బాబు, తండ్రి. లేటు శ్రీరాములు నాయుడు, నివాసం.డోర్ నెం.4-5-4/3, శ్రీ లక్ష్మీ నిలయం,నవభారత్ నగర్ 2/3వలైను, గుంటూరు - 522006

పై దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు వారి నుండి సమన్లు పంపించినను మీకు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది.19-08-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపు అడ్వకేట్ ద్వారాగాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపు కొనగలరు. లేనిచో సదరు దావా మీ పరోక్ష మందు విచారించి తీర్మానించబడును.
వాయిదా తేది:19-08-2025

మన్నవ శ్రావణ్ కుమార్,
వాది తరపు అడ్వకేట్,
4/19 బ్రాడీపేట, గుంటూరు.

In the court of the Hon□ble Additional Senior Civil Judge, Tenali
I.P. No. 16/2025

Between :
Aramandla Siva Kumari .... Petitioner/Creditor
Vs
1) Yalavarthi Alivelu @ Alivelu Mangamma W/o Gopichand, R/o RamalingeswaraPet, Tenali.
2) Yalavarthi Poornakumari, W/o late Venkata Krishna Prasad, R/o RamalingeswaraPet, Tenali.
3) Yalavarthi Lakshmi Sudha D/o Late Venkata Krishna Prasad, R/o Ramalingeswarapet, Tenali
.... Respondents/Debtors

పై నెంబరు ఐ.పి.లోని పిటీషనరు క్రెడిటార్ ఇన్‌సాల్వెన్సీ పిటీషన్ దాఖలు చేయగా, సదరు పిటీషనుపై ఎవరికైనా అభ్యంతరాలు వుంటే తెలుపుకోమని శ్రీ కోర్టువారు జనరల్ నోటీసుకు ఆర్డరు వేస్తూ ది. 30-7-2025 తేదీకి వాయిదా వేసివున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించ బడునని యావన్మందికి తెలియ జేయటమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదాతేది : 30-7-2025

తాడిబోయిన శ్రీనివాసరావు
పిటీషనరు తరపు అడ్వకేటు
తెనాలి. సెల్ నెం. 9848363744.

దావా సమన్లు
IN THE COURT OF THE HON□BLE III ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION):: GUNTUR
OS No: 1465 / 2023

Between:
State Bank Of India, RACPC, Guntur, Rep.by it□s Chief Manager. ...Plaintiff
And
Vadlamudi Narasimha Rao & Another □.. Defendants

To.
D-1: Vadlamudi Narasimha Rao, S/o. Chenchaiah,
D-2: Vadlamudi Sambasiva Rao, S/o. Narasimha Rao,Both are R/o. Flat No.301, S.N.L.Meridiam, 6th Line, S.V.N. Colony, Near Venkateswara Swamy Temple, Guntur

పై నెంబరు దావాను వాది, బ్యాంకుకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాదులు అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది: 28-08-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:28-08-2025

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.

GENERAL NOTICE
IN THE COURT OF THE PRL. DIST JUDGE:: GUNTUR
G.W.O.P. No. 859/2025

Between:
Gujjarlapudi Anitha W/o.Late Kattepogu Sekhar Babu,R/o.Door No.15-3-1/1,2nd line, Israilpet, Guntur-522 001 Guntur Dt. ....Petitioner
And
Nil .....Respondents

పై నెంబరు ఒ.పి.లోని పిటీషనరు తన మైనరు పిల్లలు అయిన కట్టెపోగు హనిత్ మరియు కట్టెపోగు చరిష్మిత యొక్క విద్యా బుద్ధులు, బాగోగులు,పోషణ వగైరాలు కొరకు మైనర్లు తాలూకు ఆస్తిని అమ్ముటకు పర్మిషన్ కొరుతూ పిటీషను దాఖలు చేయగా సదరు పిటీషనులో ఎవరికైనా ఏవిధమైన ఆక్షేపణలు అభ్యంతరములు వగైరాలు ఉంటే తెలుపుకొనవలసినదిగా శ్రీ కోర్టు వారు జనరల్‌నోటీసు నిమిత్తం **ది.07-08-2025**కి వాయిదా వేసినారు.కావున ఆక్షేపణలు ఉన్నవారు వాయిదా రోజు **ఉ.గం.10-30ని.**లకు పైకోర్టు వారి యెదుట హాజరై తెలుపుకొనగలరు.

Schedule:Guntur Dist., Guntur Sub-Dist., within Municipal Corporation area is not town surveyed Guntur City, Israilpet, 2nd line, Guntur Village D.No.456/1 in plot No.157, extent of 133Sq. yards of site and R.C.C. building in it bearing Municipal Door No.15-3-50 and Old Asst. No.19605, New Asst. No.65938 of the property which is being bounded by:**East:**Site in plot No.163, 30Ft., **South:**Site in plot No.158,40Ft,**West:**20 feet wide Road-30Ft., **North:** Site in plot No.156, 40Ft.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా తేది:**07-08-2025**

సి.నరేంద్రబాబు, పిటీషనరు తరపు అడ్వకేట్,
బృందావన్ గార్డెన్స్ 5వలైను, గుంటూరు,సెల్: 9246485115

BEFORE THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL-CUM-XI ADDL, CHIEF JUDGE CITY CIVIL COURTS AT :: HYDERABAD
O.P. No. 300 OF 2023

BETWEEN:
Smt. Thammaluri Sheshamma&Another ...Petitioners
AND
Mr. Lal Mohammed Shaik and Others ...Respondents

To Respondent No.1 R/o. H.No.6-35, Enugupalem, Mr. Lal Mohammed Shaik, S/o. Dastagiri Saheb Vinukonda Mandal, Guntur, Andhra Pradesh -522649

NOTICE

Please take notice that the Petitioners have filed the above Case under Sec. 166 of Motor Vehicles Act, 1989 for compensation of Rs.20,00,000/- along with interest @ 12% per annum against you and Respondent No.2 and 3. You are hereby summoned to appear before this Hon'ble Court in person or through duly instructed Counsel to answer all the material questions on 29/08/2025 at 10-30 AM and you are directed to produce on that day all the documents, upon which you are intended to rely upon in support of your defence. Take notice that, in default on your appearance on the said date, the case will be heard and determined in your absence.
(BY ORDER OF THE COURT)

G. NARENDER REDDY
ADVOCATE
COUNSEL FOR THE APPLICANTS
H.No.10-3-848, Plot No.256/2RT (New)
Neelakanta Residency, Vijaya Nagar
Colony, Hyderabad -500 057
Mobile # 98666 11255

గ్రామ పంచాయితీ కార్యాలయం, వడ్లమూడి
టెండరు నోటీసు

ROC. No:- /2025 **Dt: 14-07-2025**

గుంటూరు జిల్లా, చేబ్రోలు మండలం,వడ్లమూడి గ్రామములో హోర్డింగ్‌లపై ప్రకటనలు వేసుకొను హక్కు వేలం పాట 2025-2026 సంవత్సరమునకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ఆసక్తి గలవారు వారి సీల్డ్ టెండర్లను ది:21.07.2025వ తేదీ సాయంత్రం 3.00 గంటల లోపు ఈ క్రింది సంతకం దారునికి గాని వారి అనుమతి పొందిన వారికి గాని అందజేయవలసినదిగా కోరడమైనది. సకాలంలో రాని టెండర్లు ధరావత్తు లేని టెండర్లు స్వీకరించబడవు. ఇతర వివరములు ఈ కార్యాలయము పని వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం	2025-26 సంవత్సరమునకు చేయవలసిన పనులు	ధరావత్తు
1	హోర్డింగ్ లపై ప్రకటనలు వేసుకొను హక్కు వేలం వేయుట	500-00

గద్దె సుభాష్ చంద్ర బోస్,
పంచాయితీ కార్యదర్శి, వడ్లమూడి.

కొరియోగ్రాఫర్ శ్రేష్టవర్మపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

తెలుగు సినిమా కొరియోగ్రాఫర్ శ్రేష్ఠ వర్మ పై చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు ఎం.ఎ.కరీం సోమవారం జిల్లా ఎస్‌పికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. మహాత్మాగాంధీ, జవహర్ లాల్ నెహ్రూ తదితర ప్రముఖులపై శ్రేష్ఠ వర్మ చేసిన అనుచిత వ్యాఖ్యలపై మే 9న పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. అధికారులింకా స్పందించలేదన్నారు. పోలీస్ అధికారులు ఈ సంఘటన పైన చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులను పోలీసు అధికారులు స్వీకరించారు. జిల్లా ఎస్‌పి సతీష్‌కుమార్ స్వయంగా బాధితుల వద్దకు వెళ్లి పిటీషన్లను స్వీకరించారు. ఎస్‌పి మాట్లాడుతూ ప్రజల సమస్యలను చట్టపరమైన పరిమితుల్లోనే శీఘ్రంగా పరిష్కరించేందుకు పోలీసులు ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ముఖ్యంగా వద్ధులు, మహిళల నుంచి వచ్చిన ఫిర్యాదులపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు.కుటుంబ సమస్యలు, ఆస్తి తగాదాలు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులపై ఎస్పీ గారు సమీక్ష నిర్వహించి, వాటిని చట్టపరంగా పరిష్కరించేలా సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు సూచనలు ఇచ్చారు. అదనపు ఎస్‌పిలు సుప్రజ,జి.వి.రమణమూర్తి, హనుమంతు, డిఎస్‌పిలు శ్రీనివాసుల రెడ్డి, బిలాలుద్దీన్ పాల్గొన్నారు.

IN THE COURT OF HON□BLE ADDL.CIVIL JUDGE (SENIOR DIVISION) NARASARAOPET
I.P.NO.13/2025

Between:
BANDI RAMA LAKSHMI .....PETITIONER
AND
MANDADAPU RAJANI & 34 OTHERS □RESPONDENTS
To
1.MANDADAPU RAJANI, W/o.Srinivasa Rao, Hindu, aged about 50 years, House wife, R/o. D.No:5-78, Limgamguntla Agraharam, NARASARAOPET □ 522 601, Palnadu Dist. Cell No:9160743131. ..Respondent-1
2. BELLAMKONDA SIVA, W/o.Kondalu, Hindu, aged about 60 years, House wife, R/o. D.No:8-61, Limgamguntla Agraharam, NARASARAOPET □ 522 601, Palnadu Dist. Cell No:7799220855. ..Respondent-2
3. KONKALA VENKATESWARA REDDY, S/o.Rosi Reddy, Hindu, aged about 35 years, Warehouse coolie, R/o. D.No:10-20, Limgamguntla (Rajupalem) NARASARAOPET □ 522 601, Palnadu Dt.Cell No:9550240961 ...Respondent-3
4. PONNAPATI SANKAR REDDY, S/o.Obul Reddy, Hindu, aged about 35 years, Agriculturist, R/o.D.No:7-116, Near Ramalayama Palnadu Dist. Cell No:8886013060. ..Respondent-4
5. RACHAPUDI JYOTHI, W/o.Silva Raju, Hindu, aged about 50 years, House wife, R/o.D.No. 10-11-6, Near Cherukuri Hospital, Ramireddypet, Near Cotton Press NARASARAOPET □ 522 601, Cell No:9640463692. .... Respondent-5
6. LINGISETTY GOPI, S/o.Anjaneyulu, Hindu, aged about 40 years, Car Driver, R/o.D.No:4-164, NSP Colony, Limgamguntla, NARASARAOPET □ 522 601, Palnadu Dist. Cell No:9885202661. .... Respondent-6
7. DIVYA MADHU BABU, S/o.Raghavaiah, Hindu, aged about 40 years, Milk Business Man, R/o.D.No:9-14, Limgamguntla Agraharam, (Rajupalem), NARASARAOPET □ 522 601, Cell No:7396565288. .... Respondent-7
8. RAYALA LAKSHMI, W/o.Srinu, Hindu, aged about 40 years, House wife, R/o.D.No:9-14, Rajupalem, Limgamguntla Agraharam, NARASARAOPET □ 522 601, Palnadu Dist. Cell No:9550615398 ..Respondent-8
9. DADDANALA SUDHA RANI, D/o.Kakarla Padma, Hindu, aged about 30 years, Employee, R/o 9-14/1,.Opp.Sankarabharathipuram School, NSP Colony, NARASARAOPET □ 522 601, Cell No:7981360531 ..Respondent-9
10.BALUSUPATI BHU LAKSHMI, W/o.Koteswara Rao, Hindu, aged about 50 years, Private Teacher, R/o.D.No:8-72, Limgamguntla Agraharam, NARASARAOPET □ 522 601, Palnadu Dist.Cell No:9989159403. ... Respondent-10
11.VANGALA SESHAMMA, W/o.Venkateswara Reddy, Hindu, aged about 50 years, House wife, R/o.D.No:7-21, Rajupalem, NARASARAOPET □ 522 601, Palnadu Dist. Cell No:9849771053. .... Respondent-11
12.NUKALA SATYANARAYANA, S/o.Venkateswarlu, Hindu, aged about 40 years, Auto Driver, R/o.D.No.7-21/1, Near Lakshmi Tirupatamma Temple, Near Erukula Colony, NSP Colony, NARASARAOPET □ 522 601, Palnadu Dist. Cell No:9989863906. .... Respondent-12
13.KASU SATYAVATHI, W/o.Sitarami Reddy, Hindu, aged about 55 years, House wife, R/o.D.No:8-8, Limgamguntla Agraharam, Limgamguntla, NARASARAOPET □ 522 601, Palnadu Dist Cell No:9676014653. .... Respondent-13
14.SARIKONDA YALLAMANDA, S/o.Anjaneyulu, Hindu, aged about 25 years, Agriculturalist, R/o.D.No:10-88, Rajupalem, Limgamguntla Agraharam, NARASARAOPET □ 522 601, Cell No:8247404115. ..Respondent-14
15.NARREDULA LINGA REDDY, S/o.Not Known, Hindu, aged about 50 years, Agriculturalist, R/o.D.No:10-87, Rajupalem, Limgamguntla Agraharam, NARASARAOPET □ 522 601, Cell No:8096719923. ....Respondent-15
16.ILLURI KOTESWARAMMA, W/o.Satyanarayana Reddy, Hindu, aged about 55 years, House wife, R/o. D.No:5-71, Bank Colony, Limgamguntla Agraharam, NARASARAOPET □ 522 601, Cell No:97018068887. .... Respondent-16
17.D.SRINIVASA REDDY, C/o.Illuri Satyanarayana Reddy, Hindu, aged about 40 years, Ware house, R/o.D.No:5-71, Bank Colony, NARASARAOPET □ 522 601, Cell No:97018068887. ....Respondent-17
18.CHEEREDDY ANUSHA, D/o. Illuri Satyanarayana Reddy, Hindu, aged about 30 years, Private Employee, R/o.D.No:5-71, Bank Colony, Limgamguntla Agraharam, NARASARAOPET □ 522 601, Cell No:6363851812. ..Respondent-18
19.ARCOT DHANA LAKSHMI, S/o. Sundara Ramireddy, Hindu, aged about 60 years, House wife, R/o.D.No:8-3, Bank Colony, NARASARAOPET□522 601, Cell No:9703239471..Respondent-19
20.ARCOT SUNDARA RAMI REDDY, S/o. Dhana Lakshmi, Hindu, aged about 40 years, Ware house, R/o.D.No:8-34, Limgamguntla Agraharam, NARASARAOPET □ 522 601, Cell No: 9703239471. ....Respondent-20
21.PAPALAMMA, D/o. Mallaiah, Hindu, aged about 50 years, House wife, R/o. D.No.near by 10-87,Rajupalem,Limgamguntla Agraharam, NARASARAOPET □ 522 601, Cell No: 8008692477. ....Respondent-21
22.NAGA LAKSHMI, W/o. Poli Reddy, Hindu, aged about 60 years, House wife, R/o.D.No.10-87/1,Rajupalem,Limgamguntla Agraharam, NARASARAOPET □ 522 601, Cell No: 9603120122. ....Respondent-22
23.DIVYA RATNA KUMARI, W/o. Madhu Babu, Hindu, aged about 40 years, House wife, R/o.D.No:9-14, Rajupalem,Limgamguntla Agraharam, NARASARAOPET □ 522 601, Cell No: 8179989925. ....Respondent-23
24.SHAIK NAGUR SAIDA VALI, S/o. Meera Vali, Muslim, aged about 35 years, Postal Employee, R/o.D.No:5-71, Bank Colony, Limgamguntla Agraharam, NARASARAOPET □ 522 601, Cell No: 8074180653. .... Respondent-24
25.DAMMU CHINAMAI, W/o. Yallaiah, Hindu, aged about 50 years, House wife, R/o.D.No:5-82, Opp.ZPHSchool, 2nd line, NSP Colony, NARASARAOPET □ 522 601, Cell No: 6305382577. ....Respondent-25
26.GUNTUR KRISHNA, S/o. Not Known, Hindu, aged about 50 years, Dall mill Driver, R/o.D.No:5-68, Opp.ZPHSchool, 2nd line, NSP Colony, Limgamguntla Agraharam, NARASARAOPET □ 522 601, Cell No: 9966163548. ..Respondent-26
27.PONNAPATI RAMANA, W/o. Raju, Hindu, aged about 55 years, Coolie, R/o.D.No:10-111, Rajupalem, Limgamguntla Agraharam, NARASARAOPET □ 522 601, Cell No: 7842371615. ....Respondent-27
28.GANJI MALLESWARI, W/o. Srinivasa Reddy, Hindu, aged about 35 years, House wife, R/o.D.No:10-107, Rajupalem, Limgamguntla Agraharam, NARASARAOPET □ 522 601, Cell No: 7702039256.
....Respondent-28
29.NALLOBELLI NOOKI NAIDU, S/o. Not known, Hindu, aged about 45 years, Railway Employee, R/o.10-5-4, Opp.Venkateswara Swamy Temple, Kottappakonnda Road, NARASARAOPET □ 522 601, Cell No: 9951028342. ....Respondent-29
30.BELLAMKONDA VIJAYA, W/o. Kondalu, Hindu, aged about 50 years, House wife, R/o. D.No:5-78, Limgamguntla Agraharam, NARASARAOPET □ 522 601. Cell No:8790188504 ....Respondent-30
31.ISIREDDY VENKATA KRISHNA REDDY, S/o. Not known, Hindu, aged about 50 years, Ware house, R/o. D.No:7-142, Limgamguntla Agraharam, NARASARAOPET □ 522 601. Cell No:9989882824.
...Respondent-31
32.NALAGATLA MALLAMMA, W/o. Veeraiah, Hindu, aged about 50 years, House wife, R/o. D.No:10-106, Rajupalem, Limgamguntla Agraharam, NARASARAOPET □ 522 601, Cell No: 9515846575. ....Respondent-32
33.RAMISETTY PUNYAVATHI, W/o.Basavaiah, Hindu, aged about 45 years, House wife, R/o.D.No:4-164/1, NSP Colony, Limgamguntla, NARASARAOPET □ 522 601. Cell No:9985872222 ....Respondent-33
34.KONDIREDDY CHINNABAI, S/o.Not Known, Hindu, aged about 80 years, Senior Citizen, D.No..5-15,Reddla Satram, Kottappakonda, KONDAKAVURU □ 522. Cell No:8712126455. ....Respondent-34
35.BELLAMKONDA GOVARDHANA, W/o. Pitchaiah, Hindu, aged about 60 years, House wife, R/o. D.No:5-78/1, Limgamguntla Agraharam, NARASARAOPET □ 522 601. Cell No:8790188504. ....Respondent-35

పై నెంబరు పిటీషన్‌లో పిటీషనర్ తనను ఇన్‌సాల్‌వెంట్‌గా డిక్లియర్ చేయమని శ్రీ కోర్ట్‌వారి ఎదుట I.P.No.13/2025గా పిటీషన్ దాఖలు చేసినందున అందరి రెస్పాండెంట్స్‌కు పోస్ట్ ద్వారా I.P. నోటీసులు పంపినారు మరియు శ్రీ కోర్ట్‌వారు ఉత్తర్వుల ప్రకారం ప్రతికా ప్రకటన ద్వారా కూడా రెస్పాండెంట్స్‌కు నోటీసులు జారీచేయమని ఉత్తర్వులు ఇచ్చినందున, పైన తెలియజేసిన అందరి రెస్పాండెంట్స్‌కు ఈ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయుటమైనది. ది. 14-08-2025న సదరు పిటీషన్ వాయిదా అయి ఉన్నది. కావున రెస్పాండెంట్స్ అందరు ది. 14-08-2025 న ఉదయం 10:30గం॥లకు శ్రీ కోర్ట్‌వారి ఎదుట వ్యక్తిగతంగా గాని లేదా న్యాయవాది గారి ద్వారా గాని హాజరు కావలసినదిగా తెలియజేయటమైనది. పై కోర్టువారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోగలరు, లేనిచో మీ పరోక్షమున తీర్మానించగలరని యిందు మూలముగా మీకు తెలియపరచడమైనది.

వాయిదా : 14 -08-2025

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము ప్రచురించటమైనది)

MELAM SREEKRISHNA, M.S.W, D.P.M, B.L.I.Sc, L.L.M,
Advocate,
NARASARAOPET - 522 601,
Cell No:98492 54468

నరసరావుపేట
15-07-2025

CHANGE OF NAME

I **Chennu Jhansi** (Old Name) D/o Chennu Srinivasa Rao, D.No. 4-289/A, Nowlur Village, Mangalagiri Mandal, Guntur District, A.P.

I have Changed my name as **CHENNU AKHILANDESWARI (New Name) D/o CHENNU SRINIVASA RAO**, Here after my name is known as **CHENNU AKHILANDESWARI D/o CHENNU SRINIVASA RAO.**

IN THE COURT OF THE MVACT CUM SMALL CAUSES CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
O.P.No. 762 OF 2022

Between:
B. Lakshmi and Others ...Petitioners
AND
Y. Ravi Kumar & Others ...Respondents

To,
1. Y. Ravi Kumar, S/o. Y. Gopala Krishnaiah, Aged Major, Occ: Business, R/o. 9-17-4/1-12, Ward Kondamudi Road, Nidubrolu Mandal, Guntur District.
2. Soma Jaya Rao,
S/o. Brahmaiah, Aged: Major,
Occ: Driver, R/o. 10-01-11,
12 Ward, Ponnur, Guntur District.

Please take notice that the above petitioners have filed the case for grant of compensation for the death of by name B. Ramesh Babu in a motor vehicle accident which occurred on 27-03-2022 under the limits of **P.S. Cherukupalli.**

The above case is posted to **29-07-2025 at 10.30 AM** for your appearance and counter. If you fail to appear before this Hon'ble Court on specified date and time either in person or through an Advocate, else the case will be decided exparte.

[BY ORDER OF THE COURT]

Sd/- **K. ANAND REDDY,**
D. VENKAT RAMANA, Advocates,
Counsel for the Petitioners,
Off: Flat No. 212, Jamuna Towers,
Opp:Yashoda Hospital, Malakpet,
Hyderabad-500036.
Cell: 9848052455, 9848051707

డాక్యుమెంట్ ఒరిజినల్ పోయినది
డాక్యుమెంట్ నెం: 3103/2000

గుంటూరు జిల్లా, మంగళగిరి టౌన్, భార్గవ పేట, డోర్ నెం: 8-569 రు వాస్తవ్యులు కారంపూడి వెంకయ్య గారి కుమారుడు 1) కారంపూడి హనుమంత రావు, వయస్సు 54 సం॥ లు కారంపూడి హనుమంత రావు గారి భార్య 2) కారంపూడి సుమతి, వయస్సు 48 సం॥ లు వారి ద్వారా సంజాయిషి పొందిన పిమ్మట యావన్మందికి తెలియజేయునది ఏమనగా

నా యొక్క క్లయింట్ కారంపూడి హనుమంతరావు ది.07-07-2025 వ తేదిన ఆత్మకూరు గ్రామంలో రెవిన్యూ సదస్సులో పాల్గొని తిరిగి సెంటర్ వద్ద నుంచి నిర్మలస్కూల్ వచ్చే మార్గంమధ్యలో నా క్లయింట్స్ యొక్క పొలము ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది. సదరు డాక్యుమెంట్ నెం 3103/2000, ది.27-06-2020 SRO మంగళగిరి నందు రిజిస్టర్ కాబడినది. సదరాస్తి మంగళగిరి మున్సిపల్ కాపురస్తులు ఉడత బసవయ్య గారి కుమారుడు ఉడత వెంకటేశ్వర్లు వద్ద నుంచి దఖలు దస్తావేజు వలన సంక్రమించినది. సదరు డాక్యుమెంట్ ది.07-07-2025వ ఆత్మకూరు గ్రామం లో పోయినది సదరు డాక్యుమెంట్ కోసం ఎంత వెతికనను దొరకలేదు.

షెడ్యూలు:- గుంటూరు డి., మంగళగిరి సబ్.డి. యిలాకా, మంగళగిరి టౌన్, ఆత్మకూరు గ్రామ పంచాయితీ తాలూకు డి. నెం. 409/5 రు య.0.47 సెంట్లు భూమి మాత్రమే. సదరు భూమికి హద్దులు:-
తూర్పు: అందే సుబ్బారావు గారి భూమి హద్దు.
దక్షిణం: నుతలపాటి అప్పారావు గారు ఇతరులకు విక్రయించిన భూమి హద్దు. పడమర : బుల్లా కోటయ్య గారి భూమి హద్దు.
ఉత్తరం : పంటకాలవ హద్దు.

ఈ హద్దుల మధ్య య. 0.47 సెంట్లు అక్షరాల నలభై ఏడు సెంట్లుకు సరియగు హె.0-18.8 ర్లు మాత్రం. కావున సదరు డాక్యుమెంట్ ఎవరికైనను దొరికినచో 7 రోజులలో ఈ క్రింది అడ్రస్సనకు తెలియపరచగలరు. అట్లు కానీ పక్షములో ఎవరైన ఏ విధమైన అన్యాక్రాంతము చేసినచో మేము తీసుకొను సివిల్ క్రిమినల్ కేసులకు చర్యలకు మీరే బాధ్యులు.

మంగళగిరి,
తారీఖు :14-07-2025

బుల్లా చందు, B.Tech, B.L.
బుల్లా రమేష్ బాబు, B.A., L.L.B
అడ్వకేట్ & నోటరి,
గవర్నమెంట్ అఫ్ ఆంధ్రప్రదేశ్
డోర్ నెం:5-517, రాజీవ్ సెంటర్,
మంగళగిరి, గుంటూరు జిల్లా,
సెల్ : 9394076578

దావా సమన్లు

IN THE COURT OF THE HON□BLE III ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION):: GUNTUR
OS No: 1467 / 2022

Between:
State Bank Of India,SMEC,Guntur,
Rep.by it□s Chief Manager....Plaintiff
And
Shaik Zainabbi. □.. Defendant
To.
Shaik Zainabbi, W/o. Nanne,
R/o. # 17-12-15/3, 3rd Line,
Anandapeta, Ponnur Road, Guntur.

పై నెంబరు దావాను వాది, బ్యాంకుకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది: 28-08-2025 కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:28-08-2025

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.

దావా సమన్లు

IN THE COURT OF THE HON□BLE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
OS No: 690 / 2022

Between:
Battula Sudhakar Rao ...Plaintiff
And
Grandhi Venkateswara Rao ....Defendant
To.
Grandhi Venkateswara Rao,
S/o. Anjaneyulu, R/O.Door No.8-1-57,
Sangam Bazar, Beside of S.B.I,
Sattenapalli (Town & Md) Guntur Dist.,

పై నెంబరు దావాను వాది, తనకు రావలసిన ప్రామీసరీ నోటు బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:18-08-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:18-08-2025

నెల్లూరి సింగరయ్య,
వాది తరపు అడ్వకేట్, గుంటూరు.
సెల్: 98490 65847

దావా సమన్లు

IN THE COURT OF THE HON□BLE III ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION):: GUNTUR
OS No: 1012 / 2022

Between:
State Bank Of India,SMEC,Guntur,
Rep.by it□s Chief Manager ...Plaintiff
And
Veeramallu Naresh Babu , Proprietor,
Aroma Saloon for men □.. Defendant
To.
Veeramallu Naresh Babu, Proprietor,
Aroma Saloon for Men, R/o. # 4-13-25,
Maddi Sudarsanam Buildings, Koritepadu,
Guntur.

పై నెంబరు దావాను వాది, బ్యాంకుకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది: 07-08-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:07-08-2025

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
వాది తరపు అడ్వకేట్,
రవీంద్ర నగర్, గుంటూరు.

ఒక్కపూటే నీటి సరఫరా : కమిషనర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పురపాలక సంఘం పరిధిలో ఔట్ సోర్సింగ్ ఇంజినీరింగ్ విభాగం కార్మికులు సమ్మె చేస్తున్న నేపథ్యంలో రెండు పూటలా నీటి సరఫరా సాధ్యపడదని, మంగళవారం నుండి ఉదయం పూట మాత్రమే నీటి సరఫరా ఉంటుందని మున్సిపల్ కమిషనర్ ఎం.జస్వంతరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రావిటీ సప్లయ్‌లో మార్పు ఉండదని పేర్కొన్నారు. సమ్మె ముగిసే వరకూ ఇదే పరిస్థితి కొనసాగుతుందని, ప్రజలు నీటిని పొదుపుగా వాడి సహకరించాలని కోరారు.

ఫిట్‌నెస్ లేని పాఠశాల బస్సులను సీజ్ చేయండి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

నిబంధనలు పాటించకుండా విద్యార్థుల్ని తరలిస్తున్న కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థల బస్సులపై చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) డిమాండ్ చేసింది. ఈ మేరకు నాయకులు ఆర్టీవో కార్యాలయంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాంబాబుకు సోమవారం వినతిపత్రం ఇచ్చారు. ఎస్ఎఫ్ఐ పల్నాడు జిల్లా కన్వీనర్ కె.సాయి, పిడుగురాళ్ల మండల అధ్యక్షులు రోహిత్ మాట్లాడుతూ తనిఖీ పూర్తవ్వని బస్సుల్లో ఎక్కువ మంది విద్యార్థుల్ని తరలిస్తున్నారని, ఆయా బస్సులను సీజ్ చేయడంతోపాటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఎస్ఎఫ్ఐ నాయకులు కె.బెనర్జీ, నరేంద్ర ఉన్నారు.

ఒక్కరోజు శాస్త్రవేత్త కానున్న జెడ్‌పి పాఠశాల విద్యార్థి



ప్రజాశక్తి - పెదకూరపాడు

మండలంలోని 75 త్యాళ్ళూరు జెడ్‌పి పాఠశాల పదో తరగతి విద్యార్థి కె.హేమంత్ సాయికుమార్‌రెడ్డి జాతీయ స్థాయిలో జరిగే 'వన్ డే యాజ్ ఎ సైంటిస్ట్ ప్రోగ్రామ్'కు ఎంపికైనట్లు హెచ్ఎం ఎ.శ్రీనివాసరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్‌లో నిర్వహించిన పరీక్షల్లో విద్యార్థి కనబరిచిన ప్రతిభ ఆధారంగా ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. జిగ్యాసా ప్రోగ్రాంలో భాగంగా దేశంలో కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (సిఎస్ఐఆర్) 37 అంతర్జాతీయ స్థాయి ప్రసిద్ధి చెందిన పరిశోధన సంస్థల్లోని ఒక సంస్థలో ఈనెల 21న హెమంత్ సాయికుమార్‌రెడ్డి ఒకరోజు శాస్త్రవేత్తగా గడపనున్నట్లు తెలిపారు. శాస్త్రవేత్తలతో కలిసి పనిచేయడం, వారికి సహాయకులుగా ఉండడం, ముఖాముఖీ మాట్లాడడం, ప్రయోగాలు, ప్రయోగశాల పర్యటన, జీవశాస్త్రం, భౌతిక, రసాయన శాస్త్రం, జీవకణ పరిశోధన వంటి అంశాలపై ప్రయోగ అనుభవం పొందడమే కాకుండా ప్రపంచ స్థాయి శాస్త్రవేత్తలతో మమేకమయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. హేమంత్ సాయికుమార్‌రెడ్డిని పల్నాడు డిఇఒ చంద్రకళ, డివైఇఒ ఏసుబాబు, జిల్లా సైన్స్ ఆఫీసర్ రాజశేఖర్ ప్రత్యేకంగా అభినందించినట్లు పేర్కొన్నారు. జియాలజిస్ట్ డాక్టర్ ఎస్.కె సాయిబాబు, పిసి వైస్‌చైర్ పర్సన్ బి.చంద్రకుమారి, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

పిడుగురాళ్లలో మానవహారంగా ఏర్పడి నిరసన తెలుపుతున్న కార్మికులు

చిలకలూరిపేటలో కమిషనర్‌కు నోటీసు ఇస్తున్న కార్మికులు

స్పందించకుంటే సమ్మె మరింత ఉధృతం

- రెండోరోజుకు మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల సమ్మె
- పిడుగురాళ్లలో మానవహారం
- చిలకలూరిపేటలోనూ కదలిన కార్మికులు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

తమ సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సమ్మెలో భాగంగా సోమవారం పట్టణంలోని ఐలాండ్ సెంటర్లో మానవహారం నిర్వహించారు. సిఐటియు మండల కార్యదర్శి టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ రెండ్రోజులుగా మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వానికి చలనం లేదని విమర్శించారు. కార్మిక నాయకులను సత్వరం చర్చలకు పిలిచి సమస్యల పరిష్కారానికి పూనుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే సమ్మెను ఉధృతం చేస్తామన్నారు. మున్సిపల్ కార్మికులకు జీవో 36 ప్రకారం వేతనాలు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ సౌకర్యం కల్పించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్కిల్డ్, సెమీ స్కిల్డ్ ప్రకారం వేతనాలివ్వాలని, కార్మికులందరికీ నిబంధనలు లేకుండా సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు జి.శ్రీనివాసరావు, కె.రమేష్, కె.శ్రీనివాసరావు, మోహన్‌రంగా, మధు, పవన్ కుమార్, పూర్ణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట

తాము సైతం సమ్మెలో పాల్గొంటున్నట్లు చిలకలూరిపేట మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు ప్రకటించారు. ఈ మేరకు కమిషనర్ పి.శ్రీహరిబాబుకు సోమవారం నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) యూనియన్ కార్మికులందరూ ఇంజినీరింగ్ విభాగంలోని అన్ని రకాల పనులను వాటర్ సెక్షన్, లైటింగ్ సెక్షన్, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, డ్రైవర్లు, పార్కు వర్కర్లు, ఫిల్టర్ హౌస్ వర్కర్లు, ట్యాంక్ వాల్ ఆపరేటర్లు (ఇండోర్ - అవుట్డోర్) అందరూ నిరవధిక సమ్మెలోకి వెళుతున్నట్టు చెప్పారు. సమస్యల పరిష్కారం కోసం మూడు నెలలుగా అధికారులు, ప్రజాప్రతినిధులు, మంత్రులకు విన్నవించినా స్పందన లేని కారణంగా సమ్మెలోకి వెళుతున్నామని చెప్పారు. ప్రజలుసైతం తమకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జె.నాగరాజు, జి.వెంకట్రావు, బాలసౌరి, రామకృష్ణ, రామాంజనేయులు, సాంబశివ నాయక్, పి.బాజి, ఎస్.కె.ఖాదర్, అబ్దుల్లా, వెంకటేశ్వర్లు, గోపి పాల్గొన్నారు.

జగనన్న కాలనీ స్థలాల కబ్జాకు యత్నం

ప్రజాశక్తి - నకరికల్లు

మండల కేంద్రమైన నకరికల్లులోని గ్రామ సచివాలయం వెనుక భాగంలో గత ప్రభుత్వ హయాంలో 2021లో పేదలకు ఇళ్ల స్థలాలుగా అందించారు. లేఔట్-2లో ఇళ్లు నిర్మించని స్థలాలను కబ్జా చేసేందుకు కొంతమంది పొక్లెయిన్లతో రాత్రికి రాత్రే చదును చేయించారు. ఇది తెలిసిన స్థల హక్కుదార్లు ఆయా స్థలాల వద్ద సోమవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో పని చేసిన తహశీల్దార్ సంతకాలను కొందరు ఫోర్జరీ చేసి ఇంటి స్థల పట్టాలను సృష్టించుకున్నారని చెప్పారు. దీనిపై తహశీల్దార్ పుల్లారావును కలిసి ఫిర్యాదు చేశారు. తహశీల్దార్ వివరణ కోరగా మండలంలోని అన్ని గ్రామాల్లో 1360 మందికి ఇంటి స్థలాల పట్టాలను అందజేశారని, వాటిలో 1355 మంది పట్టాలు మ్యాపింగ్ అయ్యి ఆన్‌లైన్‌లో నమోదు చేశామని చెప్పారు. చల్లగుండ్ల గ్రామంలో 1, నకరికల్లులో 1, రూపెనగుంట్ల గ్రామంలో 3 పట్టాలు ఆన్‌లైన్ కాలేదన్నారు. ప్రస్తుతం వివాదం తలెత్తిన నకరికల్లు లేఅవుట్-2లో పూర్తిస్థాయి విచారణ నిర్వహిస్తామన్నారు. గత తహశీల్దార్ సంతకం ఫోర్జరీ నిజమైతే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ స్థలాలను ఎవరైనా ఆక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తామని చెప్పారు.

చదును చేసిన స్థలం.. ఫోర్జరీ చేసినట్టు చెబుతున్న పట్టా (ఇన్‌సెట్)

కలెక్టర్ గ్రీవెన్స్‌కు 207 అర్జీలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో అందిన అర్జీలను సత్వరం పరిష్కరించాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రజల నుండి 207 అర్జీలు స్వీకరించారు. అర్జీల పరిష్కారంలో జాప్యం చేయొద్దని, రీ-ఓపెన్ కాకుండా పరిష్కారం ఉండాలని అన్నారు.

బంగారం పేరుతో రూ.15 లక్షల మోసం

ఎస్పీ గ్రీవెన్స్‌కు 75 ఫిర్యాదులు

ఫిర్యాదులు స్వీకరిస్తున్న పల్నాడు ఎస్పీ కె.శ్రీనివాసరావు

ప్రజాశక్తి - నరసరావుపేట

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి 75 ఫిర్యాదులు అందాయి. వీటిని స్వీకరించిన ఎస్పీ కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఫిర్యాదులను నిర్ణీత వ్యవధిలో పరిష్కరించడానికి పోలీసులు శ్రద్ధగా పని చేయాలని చెప్పారు.

నకిలీ బంగారంతో మోసం

నకిలీ బంగారంతో మోసపోయినట్లు మండల కేంద్రమైన దుర్గికి చెందిన షైక్ జానీబేగం ఫిర్యాదు చేశారు.. తనకు ఒక అజ్ఞాత వ్యక్తి ఫోన్ చేసి తక్కువ ధరకు బంగారం ఉందని, పరీక్ష చేయించుకునే కొనుక్కోవచ్చని చెప్పగా చెల్లెలు భర్తతో కలిసి భళ్లారి వెళ్లామని, అతని వద్ద రెండు కాయిన్స్ తీసుకొని హైదరాబాద్‌లో పరీక్ష చేయించగా అది ఒరిజినల్ బంగారమని తేలిందని చెప్పారు. అనంతరం రూ.15 లక్షలిచ్చి 250 గ్రాముల బంగారాన్ని కొన్నామని, ఆ తర్వాత దాన్ని పరీక్ష చేయించగా నకిలీదని రుజువైందని వివరించారు. తాము మోసపోయినట్లు తెలుసుకుని అజ్ఞాత వ్యక్తికి ఫోటో చేయగా స్విచ్ ఆఫ్ అయ్యిందని, తమకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేశారు.

పిడుగురాళ్ల మండలం జూలకల్లు గ్రామానికి చెందిన పెద్దవీరారెడ్డి భార్య అయిన నాగేంద్రంకు రూ.1.20 లక్షలు అప్పుగా ఇవ్వగా ఆమె తిరిగి చెల్లిటంచడం లేదని, పైగా భార్యాభర్తలిద్దరూ కలిసి బెదిరిస్తున్నారని అదే గ్రామానికి చెందిన వీరవల్లి హనిమిరెడ్డి ఫిర్యాదు చేశారు.

పెళ్లయ్యి ఎనిమిదేళ్లయినా తనకు పిల్లలు పుట్టలేదనే కారణంతో భర్త దాసరి వెంకట్ జనార్ధన్‌రావు, అత్త మామలు శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నారని, గురజాలకు చెందిన నట్టువ సంధ్యారాణి ఫిర్యాదు చేశారు. తన భర్త వేరే మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకుని ఒక బిడ్డను కన్నాడని, తమకు న్యాయం చేయాలని కోరారు.

తమను ఫైనాన్స్ సంస్థ సిబ్బంది డబ్బుల కోసం వేధిస్తున్నారని క్రోసూరు మండలం నాగవరం గ్రామానికి చెందిన చెరుకూరి నాగలక్ష్మి ఫిర్యాదు చేశారు. తాము చోల ఫైనాన్స్ సంస్థ వద్ద రూ.1.60 లక్షల గృహ రుణం ఈసుకున్నామని, ప్రస్తుతం భర్త చనిపోయి ఇద్దరు ఆడపిల్లల్ని పోషించాల్సి రావడంతో చెల్లించలేకోయామని చెప్పారు. అయితే ఫైనాన్స్ సంస్థకు చెందిన వేధిస్తున్నారని, దుర్భాషలాడుతున్నారని వాపోయారు.

సమ్మె శిబిరంలో మాట్లాడుతున్న ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరావు, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాశం రామారావు, కార్పొరేషన్ కార్యాలయ గేటు ఎదుట నిరసన తెలియజేస్తున్న ఇంజనీరింగ్ కార్మికులు

సానుభూతి మాటలొద్దు.. సమస్యలు పరిష్కరించండి..

ప్రజాశక్తి - మంగళగిరి

ఇంజనీరింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం సానుభూతి మాటలతో గందరగోళపరుస్తుందని వెంటనే సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం స్పందించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు అన్నారు. ఇంజనీరింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా సోమవారం మంగళగిరి కార్పొరేషన్ ఎదుట గల సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ దృష్టికి అనేక సార్లు తీసుకెళ్లామని చెప్పారు. సమ్మె ప్రారంభించగానే పరిష్కరిస్తామని మాటలు చెప్పడం కాదని వెంటనే ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కొన్ని చోట్ల అధికారులు ఇంజనీరింగ్ కార్మికులను బెదిరిస్తున్నారని, బెదిరిస్తే బెదిరిపోయే కార్మికులు కాదని ఆయన అన్నారు. బెదిరింపులు ఆపేసి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని కోరారు. గత ప్రభుత్వంలో, కూటమి ప్రభుత్వ హయాంలో అనేకసార్లు శాంతియుతంగా నిరసనలు తెలియజేసి, ధర్నాల రూపంలో సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. అయినా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రావడంలేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు మాట్లాడుతూ ఇంజనీరింగ్ కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారం కొరకు చేస్తున్న సమ్మెకు సిపిఎం సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని అన్నారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సుప్రీంకోర్టు చెప్పినప్పటికీ అమలు చేయడం లేదని విమర్శించారు. నెలకు 13 వేల రూపాయలతో ఎలా జీవనం కొనసాగిస్తారని అన్నారు. వెంటనే ప్రభుత్వం వేతనాలు పెంచడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా నాయకులు ఎస్.ఎస్. చెంగయ్య మాట్లాడుతూ సంక్షేమ పథకాలన్నీ ఇంజనీరింగ్ కార్మికులకు వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళగిరిలో కార్మికులను బెదిరిస్తే చూస్తూ ఊరుకోమని సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ కార్పొరేషన్ కార్యాలయం నుండి ప్రారంభమై దేవస్థానం రోడ్డు, గాలిగోపురం మీదగా మెయిన్ బజార్, మిద్ది సెంటర్, అన్నపూర్ణ థియేటర్ మీదుగా గౌతమ్ బుద్ధ రోడ్డుకు చేరుకొని అక్కడనుండి మరల కార్పొరేషన్ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. ర్యాలీని సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం.బాలాజీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు వి.వి.జవహర్‌లాల్, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాలకృష్ణ, ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఫెడరేషన్ నాయకులు ఎం.శ్రీనివాసరావు, కె.శ్రీనివాసరావు, వి.శ్రీనివాసరావు, కె.సాంబశివరావు, ఎస్.నాగరాజు, పి.రాము, కేదార్‌నాథ్, ఇంతియాజ్ పాల్గొన్నారు.

ప్రభుత్వం వెంటనే స్పందించాలి : కె.ఉమామహేశ్వరరావు

బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ కార్మికులు

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్.ఎస్.చెంగయ్య

16 నుంచి సమ్మె ఉధృతం..

ప్రజాశక్తి - మంగళగిరి

మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు, ఇంజనీరింగ్ కార్మికులు, వివిధ రకాల కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 16వ తేదీ నుండి సమ్మెను ఉధృతం చేస్తున్నట్లు సిఐటియు జిల్లా నాయకులు ఎస్.ఎస్. చెంగయ్య అన్నారు. సోమవారం ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు ఆధ్వర్యంలో విస్తృత సమావేశం జరిగింది. సమావేశానికి కార్పొరేషన్ ఫెడరేషన్ అధ్యక్షురాలు కె.వెంగమ్మ అధ్యక్ష వహించారు. చెంగయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపాలిటీల్లో వివిధ రకాల మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 16వ తేదీ నుండి సమ్మె జరుగుతుందని తెలిపారు. అనేకసార్లు మున్సిపల్ శాఖ మంత్రి, ముఖ్యమంత్రి, మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడంలేదని విమర్శించారు. అధికారులు ఇంజనీరింగ్ కార్మికులను గత రెండు రోజులుగా సమ్మె చేయడంతో బెదిరింపులు చేస్తున్నారని విమర్శించారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిఐటియు తాడేపల్లి నాయకులు బి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు అన్ని రకాల సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు మున్సిపల్ కార్మికులు సమ్మె చేసినప్పుడు సమ్మె శిబిరాలకు టిడిపి నాయకులు వచ్చి తాము అధికారంలోకి వస్తే సమస్యలన్నీ పరిష్కరిస్తామని చెప్పారన్నారు. ఇటీవల తల్లికి వందనం పథకం అమలు చేశారని తెలిపారు. పథకంలో మున్సిపల్ కార్మికులు వారి పిల్లల పేర్లు లేవని అన్నారు. మాట తప్పిన కూటమి ప్రభుత్వ నాయకులకు మున్సిపల్ కార్మికులంతా సంఘటితంగా ఉండి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. పోరాటాన్ని ఉధఅతం చేస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. సమావేశంలో రాజధాని సిఐటియు డివిజన్ అధ్యక్షులు ఎం.రవి, తాడేపల్లి మండలం రూరల్ సిఐటియు కార్యదర్శి పల్లె కృష్ణ, మంగళగిరి మండలం రూరల్ సిఐటియు కార్యదర్శి యు.దుర్గారావు, గౌరవ అధ్యక్షులు పి.రామచంద్రరావు, ఫెడరేషన్ నాయకులు కె.శ్రీనివాసరావు, ఎం.శ్రీనివాసరావు, వై.శివ నాగేశ్వరరావు, బాబురావు, కే వెంకటేశ్వరమ్మ, తదితరులు పాల్గన్నారు.

మంత్రిగారూ.. మాటమీద నిలబడతారా..!

సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై.నేతాజీ

ప్రజాశక్తి - తాడేపల్లి

ప్రభుత్వంలో ముఖ్యమంత్రి తర్వాత స్థానంలో ఉన్న ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ గతంలో స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగలగొట్టండి అని పిలుపునిచ్చిన మాట మీద నిలబడతారా...! అంటూ సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై.నేతాజీ ప్రశ్నించారు. సోమవారం సిపిఎం తాడేపల్లి రూరల్ కమిటీ సమావేశం ఎం.విజయ రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో వ్యవసాయ పంపు మీటర్లకు స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగలగొట్టండని ప్రస్తుత మంత్రి నారా లోకేష్ పిలుపు ఇచ్చిన సంగతిని గుర్తు చేశారు. నేడు కూటమి ప్రభుత్వంలో స్మార్ట్ మీటర్లు బిగించే ప్రక్రియను చేపట్టటం ద్వంద విధానం కాదా అని ప్రశ్నించారు. ప్రజలకు వినాశకరంగా దాపురించిన స్మార్ట్ మీటర్లను పగలగొట్టాలని సిపిఎం పిలుపునిస్తుందని నేతాజీ చెప్పారు. ఆదానీ ప్రతినిధులు బరితెగించి ఇప్పటికే ప్రభుత్వ కార్యాలయాలు, వ్యాపార సంస్థలకు కొన్నిచోట్ల స్మార్ట్ మీటర్లు బిగించారని ఆందోళన వ్యక్తం చేశారు. మీటర్ బిగించిన తర్వాత అధికంగా వస్తున్న విద్యుత్ ఛార్జీలను చూసి ప్రజలు బెంబేలెత్తుతున్నారని చెప్పారు. దీనిపై మంత్రి కూడా పరిశీలిస్తామని వాగ్దానం చేసిన సంగతిని గుర్తు చేశారు. ఇప్పటివరకు కరెంటు ఏ సమయంలో అయినా ఒకే ధర ఉంటుందని, స్మార్ట్ మీటర్ బిగిస్తే ఎండాకాలం ఒక ధర, శీతాకాలం ఒక ధర, సాయంత్రం ఒక రేటు, మధ్యాహ్నం మరో రేటు రకరకాలుగా ప్రజల నడ్డి విరిచేందుకు వీటిని తీసుకొచ్చారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా ప్రజలు మేల్కొనాలని సూచించారు. స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలి. సిపిఎం చేస్తున్న ఆందోళన లకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని ఆయన పిలుపునిచ్చారు. స్మార్ట్‌కు వ్యతిరేకంగా ఇంటింటికి సిపిఎం కార్యకర్తలు కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ, నల్లపు కిషోర్ బాబు, కంచర్ల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై. నేతాజీ

ట్రూ అప్ చార్జీల పేరిట ప్రజలపై అదనపు భారం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ట్రూ అప్ చార్జీల పేరట వసూలు చేస్తున్న చార్జీలను ఆపాలని ఎపిసిపిడిసిఎల్ అసిస్టెంట్ అకౌంట్స్ అధికారి కె.లీలావతికి సిపిఎం తెనాలి కమిటి సోమవారం మెమోరాండం అందజేసింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి కొల్లిపర బాబుప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కట్టాల్సిన బకాయిలను సాధారణ ప్రజలపై రుద్దడం అప్రజాస్వామికమన్నారు. విద్యుత్ బిల్లుల ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలని వసూళ్ల నిలిపివేయాలని కోరారు. విద్యుత్ అధికారులకు సమర్పించిన మెమోరాండం నకలును ఎపిసిపిడిసిఎల్ సిఎండి ఎపిఈఆర్సీ ఛైర్మన్‌కు పంపాలని కోరారు. విద్యుత్ చార్జీల భారం నిలుపుదల కోసం అవసరమైతే కన్స్యూమర్స్ ఫోరంను ఆశ్రయిస్తా మన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు షేక్ హుస్సేన్ వలి, పి.జోనేష్, ఎస్.సుబ్రహ్మణ్యం, జి.వెంకట సుబ్బయ్య, కె.శ్రీనివాసరావు, కళ్యాణ్ చక్రవర్తి, బుద్ధిష్టి సొసైటీ రాష్ట్ర కార్యదర్శి యండ్రపాటి అశోక్ కుమార్ పాల్గొన్నారు.

మెమోరాండం అందజేస్తున్న సిపిఎం నాయకులు

సబ్‌స్టేషన్ ముందు నిరసన తెలుపుతున్న నాయకులు

విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు ఆందోళన

ప్రజాశక్తి - తాడేపల్లి

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కనుసన్నల్లో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రజల నడ్డి విరిచేందుకు తీసుకొచ్చిన స్మార్ట్ మీటర్లు బిగించొద్దని సోమవారం మహానాడు విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. స్మార్ట్ మీటర్లు వద్దు - పాత మీటర్లే ముద్దు, అంబానీకి దోచిపెట్టే చర్యలు విడనాడాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మోసపు మాటలు చెప్పి స్మార్ట్ మీటర్లు బిగించటానికి వచ్చే మోసగాళ్లను నిలదీయాలని పిలుపునిచ్చారు. స్మార్ట్ మీటర్ లు బిగిస్తే శాశ్వతంగా ప్రజలపై భారాలు పడతాయని ఆందోళన వెలిబుచ్చారు. ఆన్‌లైన్ ద్వారా కొనుగోలు చేసే ఈ విధానం ఎంతమందికి అర్థమవుతుందని అసంతృప్తి వ్యక్తం చేశారు. రెండు వేల రూపాయలు ఆదానీ మీటర్‌ను వినియోగదారుల నుండి 20 వేల వరకు వసూలు చేస్తారని వెల్లడించారు. స్మార్ట్ మీటర్లు బిగించడానికి వస్తే పగలగొట్టండని ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం విద్యుత్ ఏఈ లక్ష్మీనారాయణకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు డి.వి.భాస్కర్‌రెడ్డి, నాగేశ్వరరావు, వై.బర్నబాస్, డి.విజయ్‌బాబు, కె.మేరీ, బి.రామారావు, ఎస్. గిరిజా, కె.ఉష, కె.కరుణాకర్, ఫిరోజ్, శ్రీలక్ష్మి, ప్రభాకర్, ఎస్.కె. భాష, ఎల్.సత్యం, కె.శ్రీలక్ష్మి, హరి, వి.వీరకుమారి పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 11 అర్జీలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

అర్జీ స్వీకరిస్తున్న తహశీల్దార్

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి 11 ఫిర్యాదులు స్వీకరించినట్లు తెనాలి తహశీల్దార్ కె.వి. గోపాలకృష్ణ తెలిపారు. సోమవారం స్థానిక తాశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమంలో తల్లికి వందనం తమ ఖాతాలోకి జమ కాలేదంటూ-3, 11కెవి విద్యుత్ తీగలు తమ స్థలంపై అడ్డంగా ఉన్నాయంటూ-2, పంచాయితీరాజ్ శాఖలో పింఛను సమస్య-1 పెదరావూరు గ్రామంలో పంచాయతీ రోడ్డుపై అడ్డంగా కంచె వేసినట్లు-1, రెవెన్యూ పరంగా-4 అర్జీలు అందాయన్నారు. నిర్ణీత సమయంలో ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామన్నారు.

అర్జీదారులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్

సబ్ కలెక్టర్ పిజిఆర్ఎస్‌కు 16 అర్జీలు

ప్రజాశక్తి - తెనాలి

ప్రజా సమస్యల పరిష్కారానికి స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 16 అర్జీలు స్వీకరించినట్లు సబ్ కలెక్టర్ సంజనసింహ తెలిపారు. వాటిలో ప్రధానంగా రెవెన్యూ శాఖకు సంబంధించి ఆరు, పురపాలక సంఘానికి సంబంధించి మూడు, పోలీస్, గృహ నిర్మాణ శాఖలకు సంబంధించి రెండు చొప్పున, సర్వే, పంచాయితీ రాజ్, నీటిపారుదల శాఖకు సంబంధించి ఒక్కో అర్జీ చొప్పున దాఖలైనట్లు వివరించారు. సంబంధిత శాఖలకు అర్జీలను పంపించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని సబ్ కలెక్టర్ వెల్లడించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 4 ఫిర్యాదులు

తహశీల్దార్ కిరణ్‌కుమార్

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

అర్జీలు స్వీకరిస్తున్న తహశీల్దార్ కిరణ్ కుమార్

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 4 ఫిర్యాదులు అందినట్లు తహశీల్దార్ కిరణ్ కుమార్ తెలిపారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు భూమి సమస్యలపై 2, ఎండోమెంట్ భూ వివాదానికి సంబంధించి 1, ఇంటి స్థలం కొరకు మరో దరఖాస్తు అందినట్లు తెలిపారు. సమస్యలను పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు.

సమావేశంలో మాట్లాడుతున్న కొమ్మారెడ్డి రాంబాబు

ఖాతాదారులతో సమావేశం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఖాతాదారులకు సత్వర సేవలందించటమే లక్ష్యంగా కనక మహాలక్ష్మి కోఆపరేటివ్ బ్యాంకు పనిచేస్తుందని ఆ బ్యాంకు చైర్మన్ కొమ్మారెడ్డి రాంబాబు సోమవారం అన్నారు. స్థానిక ఆర్‌వి ఎస్‌సివిఎస్ హైస్కూల్ వద్దగల బ్యాంకు బ్రాంచ్‌లో బ్రాంచ్ మేనేజర్ బాలకష్ణ అధ్యక్షతన నిర్వహించిన ఖాతాదారుల సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన చైర్మన్ కొమ్మారెడ్డి రాంబాబు మాట్లాడారు. బ్యాంకును స్థాపించి 26 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఈ ఖాతాదారుల సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఉత్తమ సేవలను వేగవంతంగా అందిస్తున్నామన్నారు. అనతి కాలంలోనే కో ఆపరేటివ్ బ్యాంకుల జాబితాలో ఆంధ్రప్రదేశ్లో మూడో స్థానంలో నిలవగలిగామన్నారు. గడచిన ఆర్థిక సంవత్స రానికి మొత్తము ఫిక్సడ్ డిపాజిట్లు రూపంలో రూ.1020 కోట్లను సేకరించగలిగామన్నారు. డివిడెండ్ ప్రకటించిన చైర్మన్‌కు పట్టణ ఖాతాదారులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో సీఈఓ శ్యాంకిషోర్ ఓఎస్‌డి శాస్త్రి రీజనల్ మేనేజర్ మురళి, బ్యాంకు సిబ్బంది ఖాతాదారులు పాల్గొన్నారు.

విద్యా సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-ఈపూరు

ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు పుట్టిన రోజు వేడుకలను మండల టిడిపి నాయకులు దుష్మాన్ పేట తండాలోని ప్రాథమిక పాఠశాలలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వినుకొండ డిసి చైర్మన్ గడిపూడి వేణుగోపాల రావు విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, భోజనం ప్లేట్లను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా అధి కార ప్రతినిధి రాపర్ల జగ్గారావు, మండల అధ్యక్షులు ఆర్ మురళి, బి.సుబ్బారావు, ముంద్రు రామకృష్ణ, నర్రా కిషోర్ పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలి

ప్రజాశక్తి - రెంటచింతల

ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయులకు తక్షణమే జీతాలు చెల్లించాలని ఎస్‌టియు జిల్లా కౌన్సిల్‌మెంబర్ లేళ్ల శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పాఠశాలల పునర్వ్యవస్థీకరణలో భాగంగా కొన్ని బడులకు కొత్తగా హెచ్‌ఎంలు, స్కూలు అసిస్టెంట్లు, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు క్లస్టర్ ఉపాధ్యాయులను భర్తీ చేశారని నూతనంగా కృష్టించిన ఉపాధ్యాయ పోస్టుల్లో నియమించిన వారికి ఐడినెంబర్లు ఇచ్చి జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోండి

ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు

డ్రోన్‌లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అరవిందబాబు

పశుదాణా అందజేస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రైతులకు ప్రభుత్వం అందజేస్తున్న రాయితీలను, సేవలను సద్వినియోగం చేసుకోవాలని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. సోమవారం రొంపిచర్ల వ్యవసాయ మార్కెట్‌యార్డు వద్దకు విచ్చేసిన సిబ్బందితో మాట్లాడారు. యార్డులో ప్రభుత్వం రైతుగ్రూపులకు రాయితీపై డ్రోన్ పరికరాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. ఎగుమతులు లేక కొన్ని పంటలకు ధరలు పడిపోయాయని రైతులు నిరాశ చెందాల్సిన అవసరం లేదని ప్రతి రైతును ఆదుకుంటామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతు సంక్షేమం కోసం కష్టపడుతున్నారన్నారు. రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ మొండి తోక రాణి, నరసరావుపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ పూనాటి శ్రీనివాసరావు, మండల అధ్యక్ష,కార్యదులు పల్లెల నాగిరెడ్డి, గాడిపర్తి సురేష్, మాజీ ఎంపిపి మొండితోక రామారావు, నాయకులు పులుకూరి జగ్గయ్య, చల్లా సుబ్బారావు, వి. శివ రామయ్య, టిడిపి రాష్ట్ర యువ నాయకులు వడ్లమూడి వెంకటకిషోర్, వ్యవసాయ శాఖ ఏడిఏ కెవి శ్రీనివాసరావు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా రాజుపాలెం మండలం గణపవరం గ్రామంలోపండ్ల తోటల మొక్కలు నాటే కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సోమవారం పాల్గొన్నారు. ఈసందర్భంగారైతులకు సబ్సిడీపై సాంకేతిక పరికరాలు అందజేశారు.రాజుపాలెం మండలం గణపవరం గ్రామం లోపంటలపై మందులను పిచికారి చేసే రూ. పది లక్షల రూపాయలు విలువైన డ్రోన్లను రాయితీ మీద 1,96,200కు బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన జై బజరంగా బలి కిసాన్ డ్రోన్ గ్రూపునకు ఎమ్మెల్యే అందచేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ యాంత్రీకరణ పథకం కింద రాయితీపై వ్యవసాయ ఆధునిక సాంకేతిక పరికరాలను కూటమి ప్రభుత్వం రాయితీపై అందజేస్తోందని అన్నారు. రైతులకు సబ్సిడీపై పశువుల దాణా పంపిణీ చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు. అనంతరం రాజుపాలెం మండల ఉప్పలపాడు గ్రామంలో రూ.30లక్షలతో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్లు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

జీవీ పుట్టినరోజు సందర్భంగా ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - వినుకొండ

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆంజనేయులు

ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు జన్మదినాన్ని పురస్కరించుకుని వినుకొండలో నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, పెదకాకానికి చెందిన ప్రసిద్ధ శంకర్ కంటి ఆస్పత్రి సౌజన్యంతో ఈ ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. గంగినేని ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఆంజనేయులు, ఆయన సతీమణి, ఫౌండేషన్ చైర్‌పర్సన్ లీలావతి, తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మలపాటి శ్రీధర్ సంయుక్తంగా ప్రారంభించారు. శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ నడిపిస్తున్న సేవా కార్యక్రమాలు గుంటూరు జిల్లాలో మంచి మార్పుకు నాంది పలుకుతున్నాయని తెలిపారు. ఫౌండేషన్ చైర్‌పర్సన్ లీలావతి మాట్లాడుతూ శివశక్తి ఫౌండేషన్ ద్వారా జీవీ ఎప్పుడూ ప్రజల కోసమే పరితపిస్తుంటారని తెలిపారు. శిబిరానికి వందల మంది ప్రజలు హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు.

పులుపుల వెంకట శివయ్య వర్ధంతి

ప్రజాశక్తి - వినుకొండ

వెంకటశివయ్యకు నివాళి అర్పిస్తున్న నాయకులు

మహా మేధావి పులుపుల వెంకట శివయ్య సేవలు మరువ లేనివని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు అన్నారు. సోమవారం వినుకొండ శివయ్య స్తూపం వద్ద పులుపుల వెంకట శివయ్య 49వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి. ముప్పాళ్ళ పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభకు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాస రావు అధ్యక్ష వహించగా. ముప్పాళ్ళ ప్రసంగించారు. పులుపుల వెంకట శివయ్య వినుకొండ ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమం వ్యాప్తికి. ప్రజల్ని చైతన్యపర్చి ఎంతో మందిని కమ్యూనిస్టు యోధులుగా తీర్చిదిద్దారని అన్నారు. కవి కోకిల గుర్రం జాషువా పుట్టిన గడ్డపై. ఆర్థిక దోపిడీకి వ్యతిరేకంగా పులుపుల ఎన్నో ఉద్యమాలు నిర్వహించారన్నారు. కార్యక్రమంలో. సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్. పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్. విను కొండ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సిపిఐ సీనియర్ నాయకులు సంద్రపాటి సైదా, నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి భూదాల శ్రీనివాసరావు, పట్టణ కార్యదర్శి ఉలవలపూడి రాము, పట్టణ మాజీ కార్యదర్శి పఠాన్‌లాల్ ఖాన్, నాయకులు కొండ్రముట్ల సుభాని, రాయబారం వందనం, ఊట్ల రామారావు, ఏ పవన్‌కుమార్, కే.మల్లి కార్జునరావు, పిన్నబోయిన వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీనివాసరావుకు బ్యాగును అందజేస్తున్న ఎస్ఐ శివరామకృష్ణ

పోగొట్టుకున్న బ్యాగ్, ఫోన్ రికవరీ

ప్రజాశక్తి - యడ్లపాడు

మండల పరిధిలోని కొండవీడు చిల్డ్రన్ పార్క్ సందర్శనకు పర్చూరు (బాపట్ల జిల్లా)కు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు ఈనెల 13వ తేదీ రాత్రి 7గంటల సమయంలో కొండవీడు చిల్డ్రన్ పార్క్ సందర్శనకు వెళ్లారు. అక్కడ తన బ్యాగ్, సెల్ ఫోన్ పోయాయని రాత్రి 9గంటలకు ఎడ్లపాడు పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందిన వెంటనే ఎస్ఐ శివరామకృష్ణ, సిబ్బంది హెడ్ క్వార్టర్స్‌ను సంప్రదించి, మొబైల్ లొకేషన్ సాయంతో గంట వ్యవధి లో బ్యాగ్, ఫోన్‌ను కొండవీడు సమీపంలోనీ అరటి తోటలో గుర్తించారు. వాటిని తెచ్చి శ్రీనివాసరావుకి అప్పగించారు. ఈరోజు మధ్యాహ్నం 12 గంటలకు తిమ్మా పురం గ్రామానికి చెందిన హార్టికల్చర్ అసిస్టెంట్ శైఖ్ ఐషా తమ మొబైల్ పోయినట్లు సమాచారం ఇచ్చారు. వెంటనే స్పందించిన ఎస్ఐ హెడ్‌క్వార్టర్స్ సాయంతో ఫోన్ లొకేషన్‌ను ట్రేస్ చేసి 12:30 గంటలకు మొబైల్‌ను గుర్తించి వారికి అప్పగించారు. ఎడ్లపాడు ఎస్సై శివరామకష్ణ మాట్లాడుతూ ప్రజలు తమ విలువైన వస్తువులపై జాగ్రత్తగా ఉండాలనీ, ఎటువంటి నష్టం జరిగినా వెంటనే పోలీసులను సంప్రదించాలని కోరుతున్నామని తెలిపారు.

కర్నాటి మురళిని సన్మానించిన కలెక్టర్, ఇతరులు

కర్నాటి మురళికి కలెక్టర్‌చే సన్మానం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జాతీయ స్థాయిలో పల్నాడు జిల్లా సాంస్కతిక వారసత్వ విలువను ఇనుమడింపజేస్తూ ' జాతీయ ఉత్తమ నేత వత్తిదారు' అవార్డు పొందిన సత్తెనపల్లి వాసి కర్నాటి మురళిని కలెక్టర్ పి.అరుణ్ బాబు ఘనంగా సత్కరించారు. సోమవారం కలెక్టరేట్లో మురళికి శాలువా కప్పి అభినందించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కర్నాటికి దక్కిన అవార్డు పల్నాడు జిల్లా సాంస్కతిక వారసత్వానికి ప్రతీక అన్నారు. జిల్లాలోని కళాకారులు మరిన్ని అవార్డులు, విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో మురళి, జిల్లా చేనేత జౌళి పరిశ్రమల అధికారి ఉదయ్ కుమార్, ఆర్.డి.ఓ కె.మధులత పాల్గొన్నారు.

గోవా గవర్నర్‌గా అశోక్ గజపతి రాజు

ప్రజాశక్తి - మాచర్ల

ఎమ్మెల్యేగా, ఎంపీగా, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల్లో మంత్రిగా పని చేసిన పూసపాటి అశోక్ గజపతిరాజును ఎన్టీఏ ప్రభుత్వం గోవా గవర్నర్‌గా నియమించటం పట్ల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ యాగంటిమల్లికార్జునరావు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ మంత్రి వర్గంలో పలు శాఖల్లో, కేంద్ర పౌరవిమాన యాన శాఖ మంత్రిగా పనిచేసిన గొప్ప అనుభవజ్ఞుడు అశోక్ గజపతిరాజు అన్నారు. తనకున్న అనుభవం, ప్రజాసమస్యలు, పరిపాలనపై ఉన్న అవగాహనతో అశోక్ గజపతిరాజు గవర్నర్ పదవికే వన్నె తీసుకొస్తారనడం ఎంత మాత్రం అతిశయోక్తి కాదని తెలిపారు.

జిడిసిసి బ్రాంచ్ మేనేజర్ బదిలీ

ప్రజాశక్తి - పెదకూరపాడు

స్థానిక డిసిసి బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ గా పనిచేసిన జె రవికుమార్ సాధారణ బదిలీల్లో భాగంగా వినుకొండ బ్రాంచ్‌కు బదిలీ అయ్యారు. పెదకూరపాడు బ్రాంచ్లో సంవత్సరం 9 నెలలు పని చేశారు. ఈ బ్రాంచ్ పరిధిలో ఫణిదం సొసైటీ, గుడిపూడి సొసైటీ, వరగాని సొసైటీ, తాళ్లూరు సొసైటీ ఉన్నాయి. ఈ సొసైటీలో ఉన్న ఖాతా దారులు, కార్యదర్శి, సిబ్బంది మన్ననలు అందుకున్నారు. సోమవారం మేనేజర్ రవికుమార్ బదిలీ సందర్భంగా పల్నాడు జిల్లా సొసైటీ ఉద్యోగుల సంఘ అధ్యక్షులు ఆరాధ్యుల శ్రీనివాసరావు, వరగాని విశ్రాంత సెక్రటరీ రోశయ్య, తాళ్లూరు కార్యదర్శి కుమారి, బ్యాంకు సూపర్వైజర్ శ్రీని వాసరావు, అసిస్టెంట్ మేనేజర్ నాగేశ్వరరావు శాలువాతో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.

బ్రాహ్మణ సంఘ నాయకులకు సత్కరించిన ప్రముఖులు

బ్రాహ్మణ సమాజ అభ్యున్నతికి కృషి

దండెంరాజు వెంకటహనుమంతురావు

ప్రజాశక్తి - మాచర్ల

బ్రాహ్మణ సమాజ అభ్యున్నతికి విశేష కృషి చేస్తామని రాష్ట్ర బ్రహ్మణ సంక్షేమ సంఘ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన దండెంరాజు వెంకటహనుమంతురావు అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర బహ్మణ యువజన సంఘ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన యండపల్లి వెంకటసుబ్బారావుతో కలిసి ఆయన మాట్లాడారు. ప్రభుత్వం బ్రహ్మణ సామాజికి వర్గానికి అందిస్తున్న ప్రభుత్వ పథకాలను ప్రతి బ్రహ్మణ కుటుంబానికి చేరేలా చూస్తామన్నారు. త్వరలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి బ్రహ్మణ సామాజం ఐక్యతకు కృషి చేస్తామన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ పునరుద్ధరణకు ప్రభుత్వంతో రాష్ట్ర కమిటీతో కలిసి చర్చిస్తామన్నారు. రాష్ట్ర బ్రహ్మణ సంక్షేమ సంఘ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన దండెంరాజు వెంకటహనుమంతురావు, రాష్ట్ర బహ్మణ యువజన సంఘ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన యండపల్లి వెంకటసుబ్బారావును స్థానిక నాయకులు అభినందించి సన్మానించారు.

నైపుణ్యత పెంచుకునేందుకు శిక్షణ తరగతులు దోహదం

ప్రజాశక్తి - మంగళగిరి

విద్యార్థులు, నిరుద్యోగులు నైపుణ్యత పెంచుకునేందుకు ఎస్‌పిపిఎస్‌డి శిక్షణ తరగతులు దోహపడతాయని మానవ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వంగర సురేష్, ప్రధాన కార్యదర్శి తిరుమల శెట్టి కొండలరావు అన్నారు. మానవ సేవ సంస్థ ప్రధాన కార్యదర్శి తిరుమల శెట్టి కొండలరావు కార్యాలయంలో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వంగర సురేష్ మాట్లాడుతూ.. ఇంటర్, డిగ్రీ, పీజీ కోర్సులు పూర్తి చేసిన వారు, వివిధ రంగాల్లో ఉన్న నిపుణులు ఈ కోర్సులు నేర్చుకోవచ్చని తెలిపారు. ఈనెల 26వ తేదీ నుండి ఈ ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు. వారానికి రెండు రోజులు అంటే ప్రతి శని ఆది వారాల్లో శిక్షణ తరగతులు ఉంటాయని తెలిపారు. మూడు నెలల పాటు ఈ కోర్సు ఉంటుందని, తాడేపల్లి లోని మానవ సేవా సంస్థ కార్యాలయంలో ఈ ఉచిత కోర్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రధాన కార్యదర్శి తిరుమల శెట్టి కొండలరావు మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గంలోని విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నైపుణ్యాలు పెంచుకున్న వారికి మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఉద్యోగాలు పొందేందుకు తగిన మార్గదర్శకాన్ని కూడా తమ సంస్థ ద్వారా అందిస్తామని తెలిపారు. నిరుద్యోగులు తమ రెజ్యూమ్ తయారు చేసుకునే విధానం, ఇంటర్వ్యూ నైపుణ్యాలు తదితర అంశాలపై కూడా శిక్షణ ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని మంగళగిరి నియోజకవర్గం లోని విద్యార్థులు నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు దేవరకొండ సురేష్, చింత విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

వృద్దురాలితో మాట్లాడుతున్న మంత్రి అనగాని

యుద్ధప్రాతిపదికన సీసీరోడ్ల నిర్మాణం

ప్రజాశక్తి - దుగ్గిరాల

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని గ్రామాలలో సిసి రోడ్లు యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నట్టు మండల పార్టీ అధ్యక్షులు కేశంనేని శ్రీ అనిత అన్నారు. మండలంలోని రేవేంద్రపాడు గ్రామంలో సోమవారం మూడు సిసి రోడ్లకు ప్రభుత్వ నిధులతో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిసి రోడ్ల నిర్మాణం పూర్తిగా వెంటనే మంత్రి నారా లోకేష్ సహకారంతో అండర్ డ్రైనేజ్ నిర్మాణ పనులు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ షేక్ జబీన్ సర్పంచ్ పలుకూరి మేరమ్మ టిడిపి నాయకులు ఎంపీటీసీ మధు ఏఎంసి డైరెక్టర్ కాసరనేని జస్వంత్ వాసిరెడ్డి శ్రీనివాసరావు ఎంపీడీవో పి శ్రీనివాసరావు గ్రామ కార్యదర్శి కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కృష్ణా జిల్లా పరిషత్ చైర్మన్‌పై దాడికి ఖండన

ప్రజాశక్తి - మంగళగిరి

ఉమ్మడి కృష్ణా జిల్లా పరిషత్ ఛైర్మన్ ఉప్పాల హారిక కారుపై కొందరు దుండగులు దాడి చేయటాన్ని, గంటన్నరకు పైగా కారును ఆపి, హారిక దంపతులను అప్రజాస్వామికంగా ఇబ్బందులకు గురి చేయడాన్ని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు, యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్‌లు సంయుక్తంగా సోమవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. జిల్లా స్థాయిలో ఉన్నతాధికారిగా ఉన్న వెనుకబడిన తరగతులకు చెందిన ఒక బీసీ మహిళపై దుండగులు దౌర్జన్యానికి పాల్పకేసన దుర్మార్గమన్నారు. ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా వారిపై కఠిన చర్యలు గైకొనాలన్నారు. పోలీసులు పార్టీల కోసం కాకుండా, చట్టాలకు లోబడి పని చేసేలా స్వతంత్ర వ్యవస్థగా బలోపేతం కావాలని వారు ఆకాంక్షించారు. అందుకే కుల-మత- ప్రాంత-పార్టీలకు అతీతంగా ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

ఎన్‌సిసితో నాయకత్వ లక్షణాలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఎన్.సి.సి. ద్వారా విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు నాయకత్వపు లక్షణాలు అలవడతాయని కోగంటి శివయ్య మున్సిపల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కప్పల రాజారెడ్డి అన్నారు. సోమవారం పాఠశాలలో 2025-26కు సంబంధించి ఎన్‌సిసి మొదటి సంవత్సరంలో చేరే విద్యార్థులకు ఎంపికలు నిర్వహించారు. ఆసక్తి చూపిన 78 విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి 55 మంది విద్యార్థినీ, విద్యార్థులను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులకు క్రమశిక్షణ, నాయకత్వపు లక్షణాలు, దేశభక్తి సమాజసేవ వంటి విలువలు ఎన్‌సిసి ద్వారా అలవడుతాయని రాజారెడ్డి పేర్కొన్నారు. ఎన్‌సిసి క్యాడెట్లకు విద్య, ఉద్యోగ అవకాశాల్లో రెండు శాతం రిజర్వేషన్ లభిస్తుందని ఎన్.సి.సి అధికారి పరిశా సర్దార్ తెలిపారు. ఎన్.సి.సి. సర్టిఫికెట్లు పొందిన వారు డిఫెన్స్, పోలీస్, పారా మిలిటరీ కోర్సెస్, ఫైర్ సర్వీసులు, ఇతర ప్రభుత్వ రంగాల్లో ఉద్యోగాలు పొందే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల స్టాఫ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొండూరి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు అంబరీశుడు, 22 ఆంధ్ర బెటాలియన్ పి.ఐ స్టాఫ్ పాల్గొన్నారు.

దేహదారుఢ్య పరీక్షలు నిర్వహిస్తున్న ఎన్.సి.సి అధికారులు

26న సాఫ్ట్‌వేర్‌లో ఉచిత శిక్షణ

ప్రజాశక్తి - మంగళగిరి

మానవ సేవ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీన పదవ తేదీన సాఫ్ట్వేర్ లో ఉచిత శిక్షణ బ్యాచ్ ప్రారంభమవుతున్నట్లుగా మానవ సేవా సంస్థ ప్రతినిధి వంగర సురేష్ కుమార్ తెలిపారు ఈ మేరకు మంగళగిరిలోని ఆయన కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత 23 సంవత్సరాలుగా తెలుగు రాష్ట్రాలలో డిగ్రీ చదివిన విద్యార్థినీ విద్యార్థులకు మానవ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎస్ ఎ పి ఎస్డిలో శిక్షణ ఇస్తున్నట్లుగా తెలిపారు ప్రతి సంవత్సరం 500 మంది విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా సాఫ్ట్వేర్ కోర్సులో శిక్షణ ఇస్తున్నట్లుగా తెలిపారు. 26వ తేదీన తాడేపల్లి బైపాస్ రోడ్ లో గల డి మార్ట్ పక్కన మానవ సేవా సంస్థ కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరించబడునని తెలిపారు. నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు తిరుమల శెట్టి కొండలరావు మాట్లాడుతూ డిగ్రీ పూర్తిచేసిన పేద విద్యార్థిని విద్యార్థులకు మంగళగిరి, తాడేపల్లి పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముందుగా నమోదు చేసుకున్న విద్యార్థిని విద్యార్థులకు మాత్రమే తరగతులను అనుమతించబడునని ఆయన తెలిపారు.

ప్రభుత్వ పథకాల పరిశీలనకే ముందడుగు : మంత్రి అనగాని

ప్రజాశక్తి - దుగ్గిరాల

ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు నెరవేరుస్తూ ఆ పథకాలు ప్రజలకు ఏ విధంగా అమలు జరుగుతున్నాయో పరిశీలించడానికి సుపరిపాలన ముందడుగు కార్యక్రమానికి చేపట్టినట్లు రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్ అన్నారు. మండలంలోని మంచికలో పూడి గ్రామంలో సోమవారం ఆయన పర్యటించారు. ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ముఖ్యంగా తల్లికి వందనం విద్యార్థిని విద్యార్థులు అందరికీ సక్రమంగా అందినది లేనిది వాకప్ చేశారు. ఒక సంవత్సరంలో అమలు జరిపిన పథకాలు చర్చించి రాబోయే తరాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కఅషి చేస్తున్నారన్నారు. మంత్రి నారా లోకేష్ యువగళంలో ఇచ్చిన వాగ్దానాల మేరకు మెగా డీఎస్సీ అమలు చేశారన్నారు. త్వరలో అన్నదాత సుఖీభవ పథకం అమలు చేయనున్నట్లు తెలిపారు. గ్రామస్తులు వారి వారి సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. తమ గ్రామంలో సచివాలయం లేదని డెల్టా ప్రధాన కాలువ బర్కింగ్ హామ్ కెనాల్ దాటి మోరంపూడి సచివాలయానికి వెళ్ళవలసి వస్తుందని తమ గ్రామంలో సచివాలయం ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. గత 30 సంవత్సరాల నుండి భూమిలో ఇల్లు వేసుకుని ఉంటున్న వారికి పట్టాలు ఇప్పించాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ షేక్ జబీన్, టిడిపి మండల అధ్యక్షులు కేశంనేని శ్రీ అనిత, నాయకులు గూడూరు వెంకటరావు, షేక్ నిజాముద్దీన్, ఏమినేని కోటేశ్వరావు, పాటిబండ్ల కృష్ణప్రసాద్, కొరిటాల సురేష్, తహశీల్దార్ ఐ.సునీత, ఎంపీడీవో పి.శ్రీనివాసరావు ఏపీఎం జి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వృద్దురాలితో మాట్లాడుతున్న మంత్రి అనగాని

ప్రజా సంక్షేమమే కూటమి లక్ష్యం : ఎమ్మెల్సీ ఆలపాటి

ప్రజాశక్తి - తెనాలి రూరల్

రాష్ట్రంలో అత్యధిక మెజారిటీతో గెలిపించిన ప్రజలకు సుపరిపాలన అందించడమే తొలి అడుగు ప్రధాన లక్ష్యమని కఅష్ణ, గుంటూరు ఉమ్మడి జిల్లాల పట్టబద్రుల ఎమ్.ఎల్.సి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. సోమవారం తెనాలి పట్టణంలో ఆరో వార్డు, మండలపరిధిలోని సోమసుందరపాలెం గ్రామంలో ఇంటింటికి తిరిగి తొలిఅడుగు నిర్వహించారు. అనంతరం రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గ్రామ, వార్డు సమస్యలతో పాటు కూటమి ప్రభుత్వంపై ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోవడానికి తొలి అడుగు కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందన్నారు. గత ప్రభుత్వంలో నిర్వీర్యమైన ప్రభుత్వ పథకాలను పూర్తిగా ప్రజలు చెంతకు చేరుస్తామని హామీ ఇచ్చారు. అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించిన ప్రజలకు సుపరిపాలన అందించడమే తొలి అడుగు ప్రధాన లక్ష్యమన్నారు. పళ్ళున్న చెట్ల మీదే రాళ్ల విసిరినట్లు కూటమి ప్రభుత్వంపై కట్టుకథలు అల్లడానికి వైసిపి ప్రభుత్వం కుయుక్తులు పన్నుతుందన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలు లబ్ధిపొందేలా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక పథకాలు ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్

దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

223వ రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి - తాడేపల్లి

తమకు చట్ట ప్రకారం రావలసిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు సోమవారం నాటికి 223వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను కేసీవర్క్స్ యూనియన్ నాయకుడు కె.స్టీవెన్, కె.ఆదినారాయణ ప్రారంభించారు. దీక్షలలో వై.రమాదేవి, వేము రిబ్కా, ఈశ్వరమ్మ, షేక్ ఇమాంబి, దర్శి నాగమల్లేశ్వరిలు కూర్చున్నారు. సీఐటీయూ తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల. దుర్గారావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బాషా, వై.సాంబశివరావు, యం.ఆశీర్వాదం, యం.గురవయ్య, డి.మాణిక్యారావు, తుపాకుల నాగేశ్వరావు, యహోషువ, బి.సూర్యప్రకాశరావు, షేక్ ఆసిఫ్, డి.రమణమ్మ, దుర్గా భవాని, శారద, శివకుమారి పాల్గొన్నారు.

దుకాణాలను తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు

విత్తనాలు, ఎరువుల అమ్మకాలు నిలుపుదల

ప్రజాశక్తి - చేబ్రోలు

మండలంలో విత్తన, ఎరువులు, మరియు పురుగు మందుల దుకాణాలని విజిలెన్స్ అధికారులు సోమవారం తనిఖీ చేశారని మండల వ్యవసాయ అధికారి పి.ప్రియదర్శిని తెలిపారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ సంచాలకులు ఆదేశాలు ప్రకారం రాష్ట్ర స్థాయి బృందం సభ్యులు ఎం. సునీల్, ఎ.డి..ఎ. గన్నవరం, విజిలెన్స్ సిఐ, సిహెచ్. రవిబాబు ఈ తనిఖీలు నిర్వహించారని చెప్పారు. నారా కోడూరు, చేబ్రోలు గ్రామంలో చేపట్టిన తనిఖీలో రూ. 1,11,180 /- విలువైన 32.7 క్వింటాళ్ళ విత్తనాలు అలాగే రూ. 165910/- విలువగల 53.8 టన్నులు ఎరువులు మొత్తం రూ. 2,77,898 /- వరకు అమ్మకాలను ప్రస్తుత నిలుపుదల చేయడం జరిగినదని అన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు ఎడిఎ పి. రామ కోటేశ్వరీ, మండల వ్యవసాయ అధికారి పి. ప్రియదర్శిని పాల్గొన్నారు.

ఫాదర్ శౌరినిఖిల్ తేజ ఆకస్మిక మృతి

ప్రజాశక - ఫిరంగిపురం

స్థానికి బాల యేసు కతేత్రల్ దేవాలయానికి చెందిన రెవరెండ్ ఫాదర్ కోడిగంటి శౌరి నిఖిల్ తేజ (30) 13వ తేదీ సాయంత్రం ఇంటిలో మృతి చెందాడు. నిఖిల్ తేజ కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఇటీవల పచ్చకామెర్లు అవడంతో ఆకస్మికంగా మరణించారు ఇతను తండ్రి జోజప్ప తల్లి లూర్దుమేరీ తమ్ముడు జోసఫ్ ఉన్నారు. రెవరెండ్ ఫాదర్ డాక్టర్ చిన్న బత్తిని భాగ్యయ్య , తోటి ఫాదర్లు ప్రార్థనలు జరిపి అంత్యక్రియలు నిర్వహించారు.

మట్టి ఖర్చులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మండలంలోని నిడమర్రు గ్రామానికి చెందిన కుర్రా కోటి రత్నం సోమవారం మృతి చెందారు. మట్టి ఖర్చుల నిమిత్తం ఉయ్యూరు నాగిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 5000 రూపాయలను చైర్మన్ ఉయ్యూరు ఫణీంద్ర రెడ్డి, నరేంద్ర రెడ్డిలు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కంఠం బుల్లిరెడ్డి, తాడిబోయిన వెంకటేశ్వర రావు, రెడ్డి బత్తుల శ్రీనివాసరెడ్డి, పాములపాటి శివారెడ్డి పాల్గొన్నారు.

వర్సిటీ పిజి ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం లోని ఎంఎస్సీ కాంపిటేషనల్ డాటా సైన్స్, ఎంఎస్సీ జియాలజీ నాలుగో సెమిస్టర్ పరీక్షల ఫలితాలను సీఈ ఆలపాటి శివప్రసాదరావు సోమవారం విడుదల చేశారు. డాటా సైన్స్ లో 43 మందికి 43 మంది జియాలజీలో 8 మందికి 8 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. జులై 24వ తేదీలోగా ఒక్కో పేపరుకు రూ.1860 ను, పర్సనల్ వెరిఫికేషన్‌కు రూ. 2190 చెల్లించి దరఖాస్తులు చేసుకోవచ్చని ఆయన సూచించారు. ఈ పరీక్షలు ఏప్రిల్ నిర్వహించినట్లు పేర్కొన్నారు.

పవర్ లిఫ్టర్లను అభినందిస్తున్న మేయర్

పవర్ లిఫ్టర్లకు మేయర్ అభినందన

ప్రజాశక్తి-గుంటూరు

పవర్ లిఫ్టింగ్‌లో వివిధ మెడల్స్ సాధించిన గుంటూరు జిల్లాకు చెందిన బొలినేని చంద్రిక, షేక్ సాదియా, అల్మస్, నాగం జ్ఞానదివ్య, మందిర షానూన్‌లను నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర సోమవారం జిఎంసిలోని ఆయన ఛాంబర్‌లో అభినందించారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఇటీవల కర్ణాటక రాష్ట్రంలోని ధావన్‌గిరిలో జరిగిన జూనియర్, సీనియర్ నేషనల్ ఎక్యూప్డ్ ఉమెన్ పవర్ లిఫ్టింగ్ పోటీలో ఆంధ్రప్రదేశ్ తరఫున గుంటూరు జిల్లా పవర్ లిఫ్టర్లు బొలినేని చంద్రిక (సిల్వర్ మెడల్), షేక్ సాదియా అల్మస్ (గోల్డ్ మెడల్), నాగం జ్ఞాన దివ్య, మందిర షానూన్ బ్రాంజ్ మెడల్ సాధించారన్నారు. భవిషత్‌లో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరింత రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్మాకుల విజయ భాస్కర్‌రావు, ప్రధాన కార్యదర్శి షేక్ సంధాని పాల్గొన్నారు.

వాకింగ్ ట్రాక్‌ను పరిశీలిస్తున్న కమిషనర్

స్టేడియంలో అభివృద్ధి పనులు వారంలోగా పూర్తి చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు, ఎన్‌టిఆర్ స్టేడియంలో చేపట్టిన అభివద్ధి పనులను వారం రోజుల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఎన్‌టిఆర్ స్టేడియంలో అభివద్ధి పనులను పరిశీలించి, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న అభివద్ధి పనులు నాణ్యతా ప్రమణాలు పాటిస్తూ జాప్యం లేకుండా చేపట్టాలన్నారు. ట్రాక్ పనులతో పాటు వర్షంనీరు నిల్వకుండా డ్రైనేజి సిస్టం కూడా సమగ్రంగా చేపట్టాలన్నారు. సీతారామయ్య స్కూల్‌వైపు కాంపౌండ్‌వాల్ నిర్మాణం పరిశీలించి, నిర్మాణ సమయంలో వాటర్ క్యూరింగ్ చేయాలన్నారు. వాకింగ్ ట్రాక్‌లోకి వాహనాలు రాకుండా మెయిన్ గేట్ల వద్ద చిన్న గేటు ఏర్పాటు చేయాలని డిఈఈని ఆదేశించారు. స్టేడియంకు వాకర్స్ ఎక్కువ మంది వస్తుంటారని, పనులు జాప్యం వలన వారికి సమస్య ఎదురయ్యే అవకాశం ఉన్నందున పనులను వేగంగా చేయాలని ఆదేశించారు. పర్యటనలో డిఈఈ రమేష్ బాబు, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

పరామర్శల పేరుతో బలప్రదర్శనలు తగవు

టిడిపి ఎమ్మెల్యేల నరేంద్ర, శ్రావణ్‌కుమార్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వేర్వేరు కారణాలతో మృతి చెందిన వైసిపి కార్యకర్తల కుటుంబాల పరామర్శల పేరుతో ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ బలప్రదర్శనలు చేస్తూ ప్రజలపై దండయాత్రలు చేస్తున్నారని టిడిపి ఎమ్మెల్యేలు దూళిపాళ్ల నరేంద్ర, తెనాలి శ్రావణ్‌కుమార్ ఆరోపించారు. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పరామర్శల పేరుతో అరాచకాలు సృష్టిస్తూ మరికొంతమందిని చంపుతూ ఇదేమిటని ప్రశ్నిస్తే నరుకుతామంటూ మాట్లాడటం క్షమించరాని విషయమన్నారు. చనిపోయిన వ్యక్తులను పరామర్శించేందుకు ఎవరైనా మందీ మార్బలంతో ర్యాలీలు, ఊరేగింపులు చేస్తారా అని ప్రశ్నించారు. పరామర్శల పేరుతో జగన్ రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్య సృష్టిస్తున్నారన్నారు. మాజీ మంత్రి పేర్నినాని శృతి మించి మాట్లాడుతున్నారని ఆరోపించారు. స్థాయి మరచి విమర్శలు చేయడం మానుకోవాలన్నారు. రాష్ట్ర రాజకీయాలను నేరమయం చేయాలనీ.. రాష్ట్రంలో రౌడీయిజం, అసాంఘిక కార్యకలాపాలను పెంచడానికి వైఎస్ జగన్ బృందం ఒక వ్యూహం ప్రకారం అలజడులు సృష్టిస్తున్నారని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడే అనేక అరాచకాలు చేసి ఇప్పుడు నీతి కబుర్లు చెబుతున్న అంబటి రాంబాబు చరిత్ర అందరికి తెలుసనన్నారు. సత్తెనపల్లికి వెళుతూ తన కారు కింద పడిన సింగయ్య కుటుంబాన్ని జగన్ పరామర్శించలేదన్నారు. సింగయ్య కుటుంబాన్ని తన వద్దకు పిలిపించుకుని పరామర్శించడం విడ్డూరంగా ఉందన్నారు.

కలెక్టర్ గ్రీవెన్స్‌కు 302 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్‌లో అందచేసే ఫిర్యాదులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఎ.భార్గవ్‌తేజ అధికారుల్ని ఆదేశించారు. సోమవారం కలక్టరేట్‌లో జేసీ భార్గవ్‌తేజ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లక్ష్మీకుమారి, ఎం.గంగరాజు, డిఆర్‌ఓ ఎన్.ఎస్.కె.ఖాజావలి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 302 అర్జీలను స్వీకరించారు.ఆయా అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు బదలాయించి సత్వర పరిష్కారానికి జేసీ ఆదేశించారు. కార్యక్రమంలో జెడ్పీ సిఇఓ జ్యోతిబసు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న జాయింట్ కలెక్టర్

పెదనందిపాడులో పొగాకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

పెదనందిపాడులో పొగాకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు గ్రీవెన్స్‌లో అర్జీ అందచేశారు. మండల పరిధిలోని 16 గ్రామాల్లో సుమారు 8వేల ఎకరాల్లో పంట పండించటం జరిగిందన్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా అక్కడ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామని గతంలో ఎమ్మెల్యే, అధికారులు హామీ ఇచ్చారన్నారు. ఇతర ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి నెల రోజులు గడుస్తున్నా పెదనందిపాడులో మాత్రం ఏర్పాటు చేయలేదన్నారు. రైతుల ఆందోళనల నేపథ్యంలో ఎమ్మెల్యే మరోసారి హామీ 15 రోజులు అయినా స్పందన లేదన్నారు. దీని వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారని, 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న గుంటూరు కేంద్రానికి తీసుకెళ్లటం కష్టంగా మారిందని, తీరా తీసుకెళ్లినా కొంటారన్న గ్యారెంటీ లేదన్నారు. వచ్చిన వాటిలో సగం కూడా కొనకుండా వెనక్కి పంపిస్తున్నారన్నారు. ఎబిపాలెంకు చెందిన రైతు 40 చెక్కులు తీసుకెళ్లగా 39 చెక్కులు తిరిగి పంపించారన్నారు. దీంతో సదరు రైతు ఆత్మహత్య ప్రయత్నం చేశాడన్నారు. కావున పంట మొత్తాన్ని కొనుగోలు చేయాలని, అందుకు అనుగుణంగా రైతులకు అందుబాటులో ఉండేవిధంగా పెదనందిపాడులో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్‌కుమార్, మండల రైతు సంఘం నాయకులు కొత్త వెంకట శివరావు, రైతులు ఉన్నారు.

బ్రిడ్జి నిర్మాణానికి ముందు రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయాలి

శంకర్ విలాస్ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి ముందు చేపట్టాల్సిన పనులు పూర్తి చేయకుండానే హడావుడిగా పనులు ప్రారంభించటం సరికాదని, తక్షణమే రోడ్డు విస్తరణ, రైల్వే గేటు ఏర్పాటు, నష్టపరిహారం తదితర అంశాలను పరిష్కరించాలని కోరుతూ బెటర్ శంకర్ ఫ్లైఓవర్ సాధన జెఎసి నాయకులు గ్రీవెన్స్‌లో అర్జీ అందచేశారు. జెఎసిగా గత ఆరు నెలలుగా అనేక సూచనలు చేస్తున్నా ప్రభుత్వం పెడచెవిన పెడుతూ, తాజాగా బ్రిడ్జి నిర్మాణానికి ముందు చేయాల్సిన పనులు పూర్తి చేయకపోవటం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని నాయకులు తెలిపారు. వర్క్ ఆర్డర్ ప్రకారం బ్రిడ్జి నిర్మాణ బాధితులకు పరిహారం ఇవ్వలేదన్నారు. రోడ్డు విస్తరణ పూర్తి కాలేదన్నారు. బ్రిడ్జి నిర్మాణం ప్రారంభానికి ముందే ఆర్‌యుబి గానీ, రైల్వేగేటు గానీ ఏర్పాటు చేయాలని బ్రిడ్జి నమూనా తయారీ సంస్థ నివేదికలో చెప్పినా దానినీ పట్టించుకోలేదన్నారు.రోడ్డు విస్తరణను 120 అడుగులకు చేయకుండానే పనులు చేపట్టటం వల్ల వ్యాపారులు షాపులు మూసివేయాల్సిన పరిస్థితికి నెట్టివేయబడతారన్నారు. రోడ్డు విస్తరణ చేయకుండా పిల్లర్ వర్క్ ప్రారంభించటం వల్ల దాని పక్కన ఉన్న కొద్ది స్థలంలో ప్రయాణిస్తున్న ప్రజలు భయాందోళనకు గురవుతున్నారన్నారు. సోమవారం ఒక వృద్ధుడు జారి పిల్లర కోసం తీసిన గోతిలో పడ్డాడని గుర్తు చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బ్రిడ్జి నిర్మాణానికి ముందు తీసుకోవాల్సిన చర్యలు పూర్తి చేయాలన్నారు. అర్జీ ఇచ్చిన వారిలో జెఎసి నాయకులు ఎల్.ఎస్.భారవి, బి.శ్రీనివాసరవు, అవధానుల హరి, జె.వెంకట్రావు, సదాశివరావు తదితరులున్నారు.

బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలి : కెవిపిఎస్

దళితుల సమస్యలపై జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యునికి వినతి

ప్రజాశక్తి-గుంటూరు

దళితుల సమ స్యలు పరిష్క రించా లని కోరుతూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నాయకులు జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వి.రామ చంద్రను కోరారు. ఈ మేరకు గుంటూరు వచ్చిన రామచంద్రకు కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి, జిల్లా నాయకులు నవీన్ ప్రకాష్ వినతిపత్రం అందచేశారు. బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. గత పదేళ్ల నుండి ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ చేయలేదని, వేలాది పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. దళిత గిరిజన భూములను కార్పొరేట్లకు కట్టబెట్టే చర్యలు నివారించాలని కోరారు. నెల్లూరు జిల్లా, కరేడు ప్రాంతంలో వేలాది ఎకరాల్లో కార్పొరేట్లకు అప్పగించే ప్రయత్నం జరుగుతుందన్నారు. ఎస్సీల అభివృద్ధికి కేంద్రం అమలు చేస్తున్న ఎన్ఎస్ఎఫ్‌డిసి, ఎన్ఎస్‌టిఎఫ్‌డిసి పథకాలను ఆంధ్రప్రదేశ్‌కు విడుదల చేయాలని, ఈ నిధులు సకాలంలో ఇప్పించి, అధునాతన శిక్షణ ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపకార వేతనాలు పెంచి, నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. స్టడీ సర్కిల్స్ ద్వారా నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని, అందుకు కేంద్రం నుండి నిధులు విడుదల చేయాలన్నారు. రాష్ట్రంలో దళితులు, గిరిజనులపై దాడులు పెరిగిపోయాయని, వాటి నివారణ కోసం చర్యలు నామమాత్రంగా ఉన్నాయన్నారు. అన్ని స్థాయిల్లో విజిలెన్స్ మానిటరింగ్ సమావేశాలు జరగట్లేదని, సమీక్షలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. బాధితులకు రక్షణ కల్పించాలని, వారికి రావాల్సిన ఆర్థిక సాయం అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.



వినతిపత్రం ఇస్తున్న ఆండ్ర మాల్యాద్రి

పర్యావరణహితంగా అభివృద్ధి చేయాలి : మేయర్

ప్రజాశక్తి-గుంటూరు

పర్యావరణహితంగా జిఎంసి ప్రధాన కార్యాలయాన్ని అభివద్ధి చేయాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం మేయర్, కమిషనర్ జిఎంసి ప్రధాన కార్యాలయాన్ని ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించి, తీసుకోవాల్సిన చర్యలపై తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మేయర్, కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ కార్యాలయం నిర్మాణం చేసి చాలా కాలం అయినందున ప్రస్తుతం ఉన్న రోడ్‌కి దిగువగా ఉన్న కారణంగా చిన్నపాటి వర్షాలకు కార్యాలయంలో వర్షం నీరు చేరుతుందని, కావున వర్షం నీరు రాకుండా అవసరమైన మేరకు మెరక చేయాలన్నారు. కార్యాలయ ఆవరణలో మొక్కల పెంపకం, సంరక్షణపై ప్రత్యేక దష్టి సారించాలన్నారు. పార్కింగ్ ప్రాంతంలో కూడా నీడని ఇచ్చే మొక్కలు నాటడడానికి చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే గేట్ల మరమత్తులు చేపట్టాలన్నారు. ఆఫీస్ ఎలివేషన్ వర్క్‌కి మోడల్స్ తీసుకురావాలని ఏఈని ఆదేశించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఖాజా మొహిద్దీన్ చిష్టి, ఈ.వరప్రసాద్, మీరావలి, ఏఈ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మైనింగ్‌పై 12 కేసులు నమోదు
జెసిబిలు, ట్రాక్టర్లు సీజ్

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

అక్రమంగా మట్టి త్రవ్వకాలు జరిపితే వారిపై కేసులు నమోదు చేస్తామని మంగళగిరి గ్రామీణ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ హెచ్చరించారు. గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు, డిఎస్‌పి మురళీకృష్ణ సూచనలతో, సీఐ శ్రీనివాసరావు పర్యవేక్షణలో రాజధాని పరిధిలో సోమవారం డ్రోన్‌తో తనిఖీలు నిర్వహించినట్లు చెప్పారు. అక్రమ మైనింగ్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని తెల్పి చెప్పారు. సిఆర్‌డిఏ పరిధిలోని అన్ని కంపెనీల యాజమాన్యాలు, పనులు చేసే వివిధ సంస్థలు ఇది గమనించాలని తెలిపారు. అనుమతులు లేకుండా మట్టి త్రవ్వకాలు జరపవద్దన్నారు. గతంలో నిబంధనలు ఉల్లంఘించి మట్టి త్రవ్వకాలు జరిపిన నేపథ్యంలో పలువురిపై 12 కేసులు నమోదు చేశామని, జెసిబిలు, ట్రాక్టర్లు సీజ్ చేసామని తెలిపారు. మైనింగ్‌కు రెవెన్యూ, పోలీస్ శాఖల అనుమతి తప్పనిసరి అని పేర్కొన్నారు.

పెదవడ్లపూడిలో భారీ చోరీ
బంగారం, వెండి, నగదు మాయం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

పెదవడ్లపూడి గ్రామంలోని గంగానమ్మ గుడి సమీపంలో రోడ్డు ప్రక్కన ఉన్న ఇంట్లో భారీ చోరీ జరిగింది. సోమవారం తెల్లవారుజామున ఇంటి వెనుక తలుపు పగులగొట్టి ఇంట్లో 100 గ్రాములకు పైగా బంగారు నగలు, 3 కేజీల వెండి ఆభరణాలు, 50పట్టు చీరలు, రెండు లక్షలకు పైగా నగదును గుర్తు తెలియని దుండగులు దోచుకెళ్ళారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇంటి యజమానులు ఊరు వెళ్లటంతో గమనించిన దుండగులు చోరీకి పాల్పడినట్లు సమాచారం.

బిఎల్‌ఓలకు ఒక్కరోజు శిక్షణ

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

బూత్ లెవెల్ ఆఫీసర్ ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించాలని ప్రత్తిపాడు అసిస్టెంట్ ఎన్నికల అధికారి జీ.కరుణకుమార్ అన్నారు. సోమవారం ప్రత్తిపాడు మండల పరిషత్ కార్యాలయం బూత్ లెవెల్ ఆఫీసర్‌లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం సీనియర్ అసిస్టెంట్ రవి అధ్యక్షత నిర్వహించారు. ప్రత్తిపాడు మండలం కేంద్రంలోని నికిల్ అనే బూత్ లెవెల్ ఆఫీసర్ ఢిల్లీలోని ఎన్నికల శిక్షణ తరగతులకు వెళ్లి అక్కడ శిక్షణ పొంది వచ్చారు. నికిల్ మండలంలోని బిఎల్‌ఓలకు ప్రొజెక్టర్ ద్వారా శిక్షణ ఇచ్చారు. అనంతరం శిక్షణ పొందిన బిఎల్‌ఓల కు సర్టిఫికెట్లు అందజేశారు.

ఒకే ఇంట్లో ఆరుగురికి తల్లికి వందనం

ప్రజాశక్తి - వెల్దుర్తి

మండలంలోని పాపిరెడ్డికుంట తండాకు చెందిన కాంట్లవత్ సాములు నాయక్, నాగేశ్వర బాయి దంపతులకు ఆరుగురు ఆడపిల్లలు. కుమార్తెలు రూపబాయి, కీర్తన బాయి, నవ్యబాయి, ఆశాబాయి, హరిత బాయి, సరితాబాయి చదువుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం అమలుపరిచిన తల్లికి వందనం పథకం ద్వారా ఒక్కొక్కరికి రూ.13 వేల చొప్పున రూ.78వేలు తల్లిఖాతాల్లో జమ అయ్యాయి.

ఘర్షణలో ఇరువురికి కత్తిపోట్లు

ప్రజాశక్తి - చేబ్రోలు

గ్రామంలో యువకుల మధ్య జరిగిన ఘర్షణలో ఇద్దరు యువకులు కత్తిపోట్లకు గురై అక్కడే కింద పడిపోయిన ఘటన సోమవారం నారాకోడూరు గ్రామం పల్లెలో జరిగింది. పొలంలో కూరగాయల పందిళ్ళు వేసేందుకు వాడే ఎదురు బొంగులు తగలబడిన విషయంలో ఘర్షణ జరిగింది. ఎస్ఐ డి.వెంకట కృష్ణ తెలిపిన వివరాలు... గ్రామంలో ఎస్సీ ప్రాంతంలో నివాసం ఉంటున్న తూమాటి సుమన్ అనే వ్యక్తికి వేజండ్ల గ్రామంలో పొలం వుంది. ఆయన పొలంలో కూరగాయల పందిళ్ల వేసేందుకు వాడే బొంగులు తగలబడుతున్నాయని తెలిసినవారు ఫోన్ చేశారు. అతను వెంటనే తన బంధువులను తీసుకొని పొలాల్లోకి వెళ్లి చూడగా తన బొంగులు, వారి పొలం పక్కనే ఉన్న ఎద్దు యలమందయ్య పొలంలో కూడా కొన్ని బొంగులు తగలబడుతున్నట్లు గమనించాడు. ఆ తరువాత ఇంటికి తిరిగి వచ్చి కమ్యూనిటీ హాల్ వద్ద అందరూ కలిసి కూర్చొని బొంగులు ఎవరు తగలబెట్టి ఉంటారని మాట్లాడుకొనుచుండగా ఇంతలో అదే గ్రామానికి చెందిన దుర్గప్రసాద్ అనే వ్యక్తి అక్కడకు వచ్చి పొలంలో బొంగులు తగలబడటానికి కారణం నేనే అని ఊర్లో ప్రచారం చేస్తున్నావంట అని తూమాటి సుమన్‌పై తన వెంట తెచ్చుకున్న కత్తితో దాడి చేయడంతో ఎడమ మోచేతికి, నడుము భాగం కత్తిగాయాలు అయ్యాయి. ఇంతలో అది చూసి సుమన్ బంధువు, వరుసకు తమ్ముడు అయిన తూమాటి పద్మి అతనిని రక్షించటానికి ప్రయత్నించగా అతనిపైనా దుర్గప్రసాద్ కత్తితో దాడి చేయడంతో ఎడమ వైపు ఛాతి పక్కన, ఎడమ వైపు వీపు భాగంలో పొడిచాడు. సుమన్, పద్మి రక్తం కారుతూ అక్కడికక్కడే కింద పడిపోయారు. చుట్టు ప్రక్కల వారు కేకలు వేయగా ముద్దాయి అక్కడి నుండి పారిపోయాడు. గాయపడిన ఇద్దరినీ ఆటోలో డీబీసీ ఆసుపత్రికి తరలించారు. తూమాటి సుమన్ ఇచ్చిన స్టేట్‌మెంట్ మేరకు చేబ్రోలు ఎస్ఐ డి.వెంకటకృష్ణ కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

దళితవాడలకు మంచినీటి సరఫరాకు చర్యలు చేపట్టండి

ప్రజాశక్తి - తుళ్లూరు : రాష్ట్ర సచివాలయంకు కూతవేటు దూరంలో ఉన్న మందడం గ్రామ దళిత వాడలకు తాగునీరు సక్రమంగా సరఫరా అయ్యేలా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ రాజధాని డివిజన్ కార్యదర్శి జె నవీన్ ప్రకాష్ డిమాండ్ చేశారు. నెలల తరబడి సమస్యను పరిష్కరించకుండా సిఆర్ డి ఎ,పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నారని అన్నారు.ఆదివారం రాత్రి మందడంలో కెవిపిఎస్ గ్రామ కమిటీ సమావేశం ఈపూరి రమేష్ అధ్యక్షతన జరిగింది. నవీన్ ప్రకాష్ మాట్లాడుతూ మంచినీళ్ళు అడిగితే కేసులు పెట్టి బెదిరించటం ఏమిటని ప్రశ్నించారు.ఆర్ డబ్ల్యు ఎస్,సి ఆర్ డి ఎ,పంచాయతీ అధికారులు సమన్వయంతో మంచినీటి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎస్సీలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అని చెబుతున్న ప్రభుత్వం కొందరికి 170 యూనిట్లు వచ్చినా కరెంటు బిల్లు చెల్లించాలని చెబుతున్నారని కొంతమంది దళితులు సమావేశం దృష్టికి తెచ్చారు. విద్యుత్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అమలుచేయాలని కోరారు. అనంతరం కెవిపిఎస్ నూతన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

రిలీవింగ్ ఆర్డర్ ఇవ్వలేదని నిరసన

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

సాధారణ బదిలీలో భాగంగా ప్రత్తిపాడు మండల పరిధిలోని గొట్టిపాడు పిహెచ్‌సి పరిధిలోని వంగిపురం గ్రామానికి చెందిన ఏఎన్ఎం శౌరి స్లీవ రాణి వట్టిచెరుకూరు మండలం కాట్రపాడు పీహెచ్‌సి పరిధిలోని చమల్లముడి ఏఎన్ఎంగా పోస్టింగ్ వచ్చింది. చమల్లముడి చేరేందుకు వంగిపురం చెందిన పంచాయతీ కార్యదర్శి,ఎంపీడీఓ రిలీవింగ్ ఆర్డర్ ఇవ్వాల్సి ఉంది. ఏఎన్ఎం శౌరి స్లీవ రాణి సంబంధిత అధికారులు రిలీవింగ్ ఆర్డర్ ఇవ్వడం లేదని ఆమె మండల పరిషత్ కార్యాలయం ఎదుట పాత మద్రాసు రోడ్డు పక్కన బైఠాయించి కూర్చున్నారు. అయితే రిలీవింగ్ ఆర్డర్‌పై ఉదయాన్నే పిహెచ్‌సి డాక్టర్ మేరీ యానిస్ సంతకం చేయగా పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీఓ మాత్రం రిలీవింగ్ ఆర్డర్ ఇవ్వలేదనీ, ఆమె మరొకరు రావాలనీ లేదా ఆశ వర్కర్‌కి అయిపా రికార్డు సబ్ మిట్ చేయాలని సూచించారు. అందుకు ఆమె నిరాకరించారు. అందుకు రిలీవింగ్ ఆర్డర్ ఇవ్వనని ఏఎన్ఎంతో చెప్పడంతో ఆమె నిరసన వ్యక్తం చేశారు. అక్కడకు మీడియా, యూనియన్ నాయకులు అధికారులకు ఫోన్ చేయడంతో ఏఎన్ఎం శౌరి స్లీవ రాణికి పంచాయతీ కార్యదర్శి రిలీవింగ్ ఆర్డర్ ఇచ్చారు.

సయ్యద్ నశీర్ అహమ్మద్‌కు పురస్కారం

ప్రజాశక్తి- తాడేపల్లి

ప్రముఖ చరిత్రకారులు, బహుగ్రంథ రచయిత, సీనియర్ పాత్రికేయులు సయ్యద్ నశీర్ అహమ్మద్ కు హిందూపురం చెందిన అఖిల భారత క్రీడం ఫైటర్ షహీద్ టిపూ సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ "డాక్టర్ దాశరథి రంగాచార్య జీవన సాఫల్య పురస్కారం" ప్రకటించింది. సోమవారం ఫ్రంట్ ప్రధాన కార్యనిర్వాహకులు, రచయిత కల్లూరి ఉమర్ ఫరూఖ్ ఖాన్ నుండి నశీర్ అహమ్మద్ ఈమేరకు వర్తమానం అందుకున్నారు. భారత స్వాతంత్ర్యోద్యమంలో ముస్లిం జనసముదాయాలు నిర్వహించిన సాహసోపేత త్యాగమయ పాత్రను వివరిస్తూ, మూడు దశాబ్దాలుగా రచనావ్యాసంగం సాగిస్తున్న నశీర్ అహమ్మద్ తెలుగులో 25పరిశోధనాత్మక చరిత్ర గ్రంథాలను రచించి, వెలువరించారు. ఆయన వెలువరించిన పలు గ్రంథాలు ఆంగ్లం, ఉర్దూ, హిందీ, తమిళం, కన్నడం, గుజరాతి భాషలలో కూడా అనువదించబడి వెలువడ్డాయి. చరిత్ర రంగాన మూడు దశాబ్దాలుగా సయ్యద్ నశీర్ అహమ్మద్ అవిశ్రాంతంగా సాగిస్తున్న అవిరళ కృషికి గుర్తింపుగా ప్రస్తుతం ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం అందజేయనున్నామని శ్రీ ఫరూఖ్ ఖాన్ వెల్లడించారు. ఈ నెల 20న హిందూపురంలో జరగనున్న " భారత ముస్లిం లెజెండ్స్ " పుస్తకావిష్కరణ సందర్భంగా ఏర్పాటు కానున్న భారీ బహిరంగ సభలో ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్నీ సయ్యద్ నశీర్ అహమ్మద్ కు అందజేయనున్నామని శ్రీ కల్లూరి ఉమర్ ఫరూఖ్ వెల్లడించారని సయ్యద్ నశీర్ అహమ్మద్ తనను కలసిన విలేకరులకు వివరించారు.

పేర్ని నాని రెచ్చగొట్టే వ్యాఖ్యలు మానుకోవాలి

ప్రజాశక్తి- తాడేపల్లి

వైసీపీ అవినీతి, దురాగతాలు రోజుకొకటి బయపడుతున్న వేళ డైవర్షన్ పాలిటిక్స్‌కి వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి,మాజీ మంత్రి పేర్ని నాని తెరలేపారని టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్ విమర్శించారు.సోమవారం సాయంత్రం తాడేపల్లి టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరరావు యాదవ్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, మంత్రి కొల్లు రవీంద్రను విమర్శించే స్థాయి పేర్ని నానికి లేదని అన్నారు.నోరు అదుపులో పెట్టుకోవాలని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు.బీసీ మహిళను అడ్డం పెట్టుకుని కుట్రలు కుతంత్రాలతో అరాచకం సృష్టించాలని వైసీపీ నాయకులు ప్రయత్నించటం వారి నీచ రాజకీయానికి పరాకాష్ట అని ధ్వజమెత్తారు. మాజీ కౌన్సిలర్ కేళి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పేర్ని నాని మాట్లాడే భాష అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ కి తెరలేపారని అన్నారు. తక్షణమే పేర్ని నానిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ తాడిబోయిన భాస్కర్ , తాడిపోయిన గోపి,షేక్ నాగూర్ వలి, తాడి బోయిన శివ కృష్ణ పాల్గొన్నారు.

రేపటినుండి సమ్మె శంఖారావం

ప్రజాశక్తి- తాడేపల్లి

మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తింప జేయాలని మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సంఘం (సిఐటియు) నాయకులు బూరుగ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందాలను అమలు జరపనందున ఈనెల 16వ తేదీ నుండి పారిశుధ్య కార్మికులు సమ్మెబాట పట్టనున్నట్లు వెల్లడించారు. సోమవారం తాడేపల్లి కృష్ణాని గుడి సెంటర్ దగ్గర ఆయన పాల్గొని మాట్లాడారు. మున్సిపల్ కార్మికుల గ్రూపు సమావేశంలో సిఐటియు నాయకులు వేముల దుర్గారావు పాల్గొని మాట్లాడుతూ సంవత్సరం పైగా పారిశుధ్య కార్మికులకు సబ్బులు కొబ్బరినూనె చెప్పులు ఇవ్వకపోవడం సిగ్గు చేటు అని విమర్శించారు. కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం అమలు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈనెల 16వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా పారిశుధ్య కార్మికులు చేస్తున్న సమ్మెలో తాడేపల్లిలోని పారిశుధ్య కార్మికులందరూ పాల్గొని సమ్మె జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సతీష్, కామాక్షి, మేరీ, నాని, రాంబాబు, మరియమ్మజి కొండయ్య, కే సీమోను,విమల, వై రాంబాబు, నాగేశ్వరరావు, బాలయ్య, సువార్త పాల్గొన్నారు.

ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకున్న గంజాయి

మంగళగిరిలో గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ గుంటూరు అధికారులు సోమవారం గంజాయి స్వాధీనం చేసుకున్నారు. మంగళగిరి పట్టణ పరిధిలోని కుప్పరావు కాలనీ ఎన్సీసీ రోడ్డు వద్ద నలుగురు వ్యక్తులు నుంచి నాలుగు కిలోల గంజాయిని గుంటూరు నుంచి వచ్చిన ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ ప్రత్యేక బృందం స్వాధీనం చేసుకుంది. ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు డిప్యూటీ కమిషనర్ కే శ్రీనివాసులు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ అరుణకుమారి, ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ మారయ్య బాబు ఆధ్వర్యంలో ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ నయనతార, ఎస్ఐ సత్యనారాయణ, కానిస్టేబుల్స్ లక్ష్మనాయక్, రమేష్, నాంచారయ్య, నాగరాజు, చైతన్యాలు వారికి రాబడిన సమాచార మేరకు దాడులు నిర్వహించారు. కాగా నలుగురిలో ఇద్దరు మైనర్లు. గంజాయి రాయగడ్, ఒరిస్సా రాష్ట్రాల నుంచి తీసుకువచ్చి విక్రయాలు చేస్తున్నట్లు సమాచారం.

విశ్వబ్రాహ్మణ సంఘం మండల కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి -పెదనందిపాడు

మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఐక్యతతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగ పరచుకోవాలని విశ్వబ్రాహ్మణ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉండవల్లి చిన హనుమయ్య కోరారు. సోమవారం పెదనందిపాడు విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన పథకాలు గురించి వివరించారు. తొలుత మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులుగా పనిచేసిన వరగాని శివమ్మకి చింతిస్తూ సభ్యులు మౌనం పాటించారు. అనంతరం మండలానికి కొత్త సంఘాన్ని ఎన్నుకున్నారు. మండల విశ్వబ్రాహ్మణ సంఘం నూతన అధ్యక్షులుగా నందిపాటి భోగేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా కొమ్మూరి వాసు, ప్రధాన కార్యదర్శిగా కోసూరి సుబ్బారాయుడు, కార్యదర్శిగా మచ్చ పున్నారావు, కోశాధికారిగా రవినూతల నాగప్రసాద్, విశ్వబ్రాహ్మణ సంఘం యూత్ అధ్యక్షులుగా యలమర్తి సాంబశివరావును సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

జగనన్న కాలనీ లేఅవుట్ కాంట్రాక్టర్ అరెస్టు

ప్రజాశక్తి - తెనాలి

జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణం పేరిట లబ్దిదారులను మోసం చేసిన కాంట్రాక్టర్లను రూరల్ పోలీసులు సోమవారం అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరిచారు. రూరల్ పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన " నవరత్నాలు పేదలందరికీ ఇల్లు" పథకంలో లబ్దిదారులకు ప్రభుత్వం స్థలం కేటాయించి, గృహ నిర్మాణానికి రూ.1.80 లక్షల చొప్పున మంజూరు చేసింది. నేలపాడు లేఔట్‌లో ఎస్ జి బిల్డింగ్ వర్క్స్ కాంట్రాక్టర్ కమ్ ఏజెంట్ పున్నారావు గృహ నిర్మాణానికి ముందుకు వచ్చాడు. లబ్దిదారు లతో అగ్రిమెంట్లు చేయించుకొని ఏ ఒక్క ఇంటినీ పూర్తిగా నిర్మించకుండా వదిలేశాడు. బుర్రిపాలెం లేఔట్‌లోనూ ఇదే తీరు. ఇప్పుడు నేలపాడు లేఔట్ విషయంలో అరెస్టు చేసి కోర్టు లో హాజరు పరచగా కోర్టు 14 రోజులు రిమాండ్ విధించినట్లు తెలిపారు.

రాష్ట్రంలో దుష్ట శక్తులు పోవాలి

ప్రజాశక్తి- తాడేపల్లి

ప్రజలపై భారాలు మోపుతూ, ఇచ్చిన వాగ్దానాలు అమలు జరపకుండా ప్రజల్ని మోసం చేస్తున్న దుష్ట శక్తులు రాష్ట్రం నుండి పోవాలని, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇంటి వద్ద సోమవారం గుమ్మడి కాయలతో దిష్టి తీసి మహిళా నేతలు తమ ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. జగన్ మోహన రెడ్డి నివాసం వద్ద బరిగలా కోటేష్ లీగల్ సెల్ నాయకులు ఆధ్వర్యంలో వైసీపీ కార్యకర్తలు మహిళా నేతలతో గుమ్మడి కాయలు నేల మీద కొట్టారు. వైసీపీ నాయకులు కార్యకర్తలు పై అనేక కేసులు పెట్టి వేధిస్తున్నారని తెలిపారు.